# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం21 సెప్టెంబర్2024

Digital Edition


## ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట

**ప్రజా గొంతుక డెస్క్**




సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులోకీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ ఇవాళ (శుక్రవారం) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశుకు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్ ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశకు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది.సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది.

## లడ్డూ వివాదంపై కఠిన చర్యలు..

**ప్రజా గొంతుక డెస్క్**




డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తొలిసారిగా స్పందించారు. శ్రీవారి లడ్డూ కల్తీ గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు ఆయన అన్నారు. స్వచ్ఛమైన నెయ్యి ధర ఎక్కువ ఉంటుందన్న పవన్ కల్యాణ్.. తక్కువ ధరకు వస్తుందని ఎలా కొంటారని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా దేవాలయాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించేందుకు 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం కోరారు. తిరుమలలో కొనసాగుతున్న లడ్డూ వివాదంపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయం దేవాలయాల అపవిత్రత, దాని భూ సమస్యలు, ఇతర ధార్మిక పద్ధతుల చుట్టూ ఉన్న అనేక సమస్యలను సూచిస్తుందన్నారు.చాలా ప్రశ్నలకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీటీడీ బోర్డు సమాధానం చెప్పాలన్నారు. మొత్తం భారతదేశంలోని దేవాలయాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిశీలించడానికి జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ని ఏర్పాటు చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ విషయంపై జాతీయ స్థాయిలో చర్చకు పిలుపునిచ్చారు. సనాతన ధర్మాన్ని ఏ రూపంలోనైనా అపవిత్రం చేయడానికి వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని కోరారు. లడ్డూ ప్రసాదంపై ప్రజల నుంచి ఫిర్యాదు అందాయని.. ల్యాబ్ పరీక్షలు చేయించాలని చాలా మంది ఫిర్యాదు చేశారన్నారు. ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రతను దెబ్బతీశారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటమాడితే సహించబోమని ఆయన హెచ్చరించారు.

## అర్హులైన వారికి ఇళ్లు కట్టిస్తా..

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడులో అర్హులైన 200 మందికి ఇళ్లు కట్టించి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. భూసేకరణ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయ్యింది.. మీటింగ్ పెట్టాలనుకుంటే ఒక లక్ష మందితో పెట్టొచ్చు.. ప్రజలను చూడటానికి వచ్చా తప్ప.. ఆర్భాటాలు.. హంగుల కోసం కాదని సీఎం చంద్రబాబు అన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఆర్భాటంలో లేనన్నారు. మళ్ళీ నేనైతేనే గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడతానని అవకాశం ఇచ్చారన్నారు. 93 శాతం సీట్లు మాకు ఇచ్చారని, రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలని తనకు ఓట్లు వేశారన్నారు. రాష్ట్రం వెంటిలేటర్ మీద ఉందన్నారు. 21 మంది ఎంపీలను ఇచ్చి కేంద్రంలో మన పరపతి పెంచారన్నారు. 10 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉందని.. లక్ష కోట్ల వడ్డీలు కట్టకపోతే రాష్ట్రం పరువు పోతుందన్నారు. ఏడు వైట్ పేపర్లు పెట్టి.. వాస్తవాలు అందరి ముందు ఉంచానన్నారు. ఒక్కొక్క సమీక్ష చూస్తుంటే భయం వేస్తోందన్నారు. కేంద్ర నిధులు కూడా లెక్క పత్రం లేకుండా పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్నీ రంగాలను భ్రష్టు పట్టించారన్న ఆయన.. కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో నీళ్ళు ఇచ్చే అవకాశం ఉన్నా పట్టించుకోలేదన్నారు. కేంద్రం ఇచ్చిన డబ్బులకు లెక్కలు చూపించకుండా ఇష్టానుసారం చేశారని తీవ్రంగా విమర్శించారు. 26 జిల్లాలో ఇంటింటికీ నీళ్ళు ఇచ్చేలా ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. నిధుల వెసులుబాటును బట్టి అన్నీ కార్యక్రమాలు చేస్తామన్నారు. గత ముఖ్యమంత్రి జల జీవన్ మిషన్ ను కూడా విధ్వంసం చేశారని మండిపడ్డారు. ఆయన చేసిన పనులు మీ ముందు ఉంచామన్నారు. గతంలో అందరికీ సంతానాన్ని అదుపులో ఉంచుకోవాలని చెప్పా.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. జనాభా పెరుగుదల నిష్పత్తి తగ్గుతుందన్నారు. అందరూ జనాభా పెరుగుదల మీద దృష్టి పెట్టకపోతే పూర్తిగా జనాభా తగ్గిపోతుందన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఇదే చెప్పారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ముసలి వాళ్ళు పెరుగుతున్నారని.. కుర్రవాళ్ళు తగ్గిపోతున్నారని సీఎం చెప్పారు. పాపులేషన్ మేనేజ్మెంట్పై అందరూ దృష్టి పెట్టాలన్నారు. తాను 25 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఐటీ యజ్ఞం ఫలాలు ఇప్పుడు వచ్చాయని, గతంలో తాను వేసిన ఫౌండేషన్ వల్ల తెలంగాణ తలసరి ఆదాయం పెరిగిందన్నారు. మోసపూరిత వ్యక్తులు చెప్పే మాటలు నమ్మొద్దని.. మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదని ప్రజలకు చంద్రబాబు సూచించారు.

## చంచల్గూడా జైలుకు జానీ మాస్టర్

**ప్రజా గొంతుక డెస్క్**



లైంగిక వేధింపుల ఆరోపణలుఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా(జానీ మాస్టర్)కు ఉప్పర్పల్లి కోర్టు 14 రోజుల వరకు రిమాండ్ విధించింది. అక్టోబర్ మూడో తేదీ వరకు జానీ పోలీసుల రిమాండ్లోనే ఉండనున్నారు.స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) పోలీసులు జానీ మాస్టర్ను గోవాలో అదుపులోకి తీసుకుని గురువారం హైదరాబాద్కు తరలించారు. శుక్రవారం ఉదయం జామీ మాస్టర్కు వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత ఉప్పర్పల్లి కోర్టులో హాజరుపరిచారు. ఈ క్రమంలో జానీ బాషాకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో, జానీ మాస్టర్ను చంచల్గూడా జైలుకు తరలిస్తున్నారు పోలీసులు.తనపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు అతని దగ్గర సహాయక కొరియోగ్రాఫర్గా పనిచేసిన మైనర్ ఈనెల 15న నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో పోలీసులు జానీ బాషాపై ఐపీసీ 376(2), 506, 323 సెక్షన్లతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

## యువగళం పాదయాత్ర

**ప్రజా గొంతుక డెస్క్**




యువ పాదయాత్రలోఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని రాష్ట్ర విద్య, ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.యువగళం 100 కి.మీ. పూర్తయిన సందర్భంగా ఇచ్చినతొలి హామీ మేరకు గ్రామప్రజల ఆనందోత్సాహాలనడుమ బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ను మంత్రి లోకేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే 5ఏళ్లలోచిత్తూరు జిల్లా సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణంతీర్చుకుంటానని అన్నారుయువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేనని అన్నారు. గత ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి నేను ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన విషయం మీకందరికీ తెలుసు. 11 ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 2200 గ్రామాలను కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగించ. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో మరెవరూ చేయనివిధంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ 45రోజులపాటు 577 కి.మీ.ల మేర కొనసాగిన యువగళం పాదయాత్ర రికార్డు సృష్టించింది.

## సింగరేణి కార్మికులకు సీఎం భారీ బోనస్

**ప్రజా గొంతుక డెస్క్**




సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ బోనస్ ప్రకటించారు.. ప్రతి కార్మికుడికి లక్షా 90 వేల రూపాయలు బోనస్ ఇస్తున్నామని, అంటే గతేడాది కంటే 20 వేలు అధికంగా అందిస్తున్నామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టితో కలసి నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కార్మికులకు దసరా బోనస్ను ముందుగానే ప్రకటిస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి అని, రాష్ట్ర సాధనలో వారిది కీలక పాత్ర అని కొనియాడారు. అలాంటి కార్మికుల గొప్పతనాన్ని తమ ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. ఈ ఏడాది ఇచ్చే బోనస్ కోసం ప్రభుత్వం రూ.796 కోట్లను వెచ్చిస్తోందని తెలిపారు. అంతేకాకుండా ఇకపై సింగరేణి లాభాల్లో కార్మికులకు కూడా వాటా ఇస్తామని, కనీసం 33 శాతం లాభాలు వారికి పంచుతామని వెల్లడించారు.

## భవాని మాల దీక్ష తీసుకున్న గిరిజన సోదరులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 20:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,బిక్య తండ గ్రామపంచాయతీలో శ్రీరంత సేవాలాల్ మహారాజ్ భవాని మాల ధరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూజారి ఎం. రవీందర్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, సూర్యం,జవాన్, శ్రీనివాస, శ్రీకాంత్ నాయక్, ప్రవీణ్ నాయక్, కుమార్ రాథోడ్,కే. బిక్షపతి, ఎం.కిషన్ ఎం. రమేష్ భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును.కలిసిన. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్



హైదరాబాద్ సెప్టెంబర్ 20 మినిస్టర్ క్వార్టర్స్ ప్రజా గొంతుక డెస్క్

ఈనెల 27న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమానికి రావాలని శుక్రవారం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కలసి శు భాకాంక్షలు తెలిపి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి ఆనంద్ జానకి రెడ్డి అనంతలక్ష్మి గగన్ కుమార్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## నిధుల కొరతతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీవ్ర జాప్యం.

ప్రజా గొంతుక న్యూస్///తెలంగాణ




రాష్ట్రంలో గ్రామపంచాయతీల పరిస్థితి నిధుల కొరతతో అభివృద్ధికి తీవ్రజాప్యం ఏర్పడుతుంది కనీసం గ్రామపంచాయతీ వీధిలో లైట్లు గాని పారిశుద్ధ్యం కానీ బ్లీచింగ్ నిర్వహణ గాని ఎటువంటి కార్యక్రమాలు సరిగా జరగకపోవడం బాధాకరం ఇదే విషయాన్ని మండల అధికారులు జిల్లా అధికారులకు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు సరిగా రావడం లేదని ఎంపీడీవో స్థాయి అధికారులు చెప్పినా కూడా ఫలితం లేకపోయింది గ్రామాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులను అడగగా మా యొక్క సొంత నిధులతో ప్రస్తుతం మేము నడుపుతున్నాము అని కార్యదర్శులు అంటున్నారు. మరి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను గాలికి వదిలేసి అభివృద్ధి చేస్తున్నాము అని చెప్పడం తప్ప క్షేత్రస్థాయిలో ఏమీ లేదు .అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.ఈ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికల పైన తీవ్ర ప్రభావం ఏర్పడే అవకాశం ఉందని,తెలుస్తుంది

## చిరువ్యాపారుల శ్రమదానం...

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ ఆవరణంలో చిరువ్యాపారులతో శ్రమదానం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెల్త్ అసిస్టెంట్ మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూరగాయలు కొనుగోలు, అమ్మకాలు చేసే వారు ప్రతిరోజు పరిసరాలు శు భ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు కుళ్లిపోయిన కూరగాయలను మున్సిపల్ వాహనానికి అందించినట్లయితే కుళ్ళిన కూరగాయలతో ఎరువు తయారు చేస్తామని దానికి మీరు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వినియోగదారులకు ప్లాస్టిక్ కవర్లు అందించకుండా, జ్యూట్ బ్యాగ్ ఉపయోగించే విధంగా వినియోగదారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ జవాన్లు రవి, సంపత్ లతో పాటు పలువురు పరిశుద్య కార్మికులు,అగ్రికల్చర్ మార్కెట్ సిబ్బంది, కూరగాయల చిరు వ్యాపారాలు పలువురు పాల్గొన్నారు.

## బాలికలు పోషకాహారంతీసుకోవాలి



ఐసీడీఎస్ మండల సూపర్వైజర్ సంతోష
శివంపేట. ప్రజా గొంతూక న్యూస్, సెప్టెంబర్ 20:

మెదక్ జిల్లా. శివంపేట సంపూర్ణ ఆరోగ్యం కోసం కౌమార దశలో ఉన్న బాలికలు ప్రతిరోజూ పోషకాహారం తీసుకోవాలనీ ఐసీడీఎస్ మండల సూపర్వైజర్ సంతోష తెలిపారు. శుక్రవారం మండలంలోని గూడూరు కేజీబీవీలో పోషణ మాసోత్సవంలో భాగంగా విద్యార్థులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంతోష మాట్లాడుతూ యుక్త వయస్సులో బాలికలు సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. భోజనానికి ముందు, భోజనం తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలని తెలిపారు. రక్తహీనత నివారించేందుకు ప్రతిరోజు ఆహారంలో పాలు, కోడిగుడ్లు, ఆకుకూరలు అధికంగా తినాలనీ చెప్పారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పోషకాహార ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవి ప్రిన్సిపాల్ మంజుల,మరియు టీచర్లు. అంగన్వాడి టీచర్ గీతాంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి పోరు యాత్ర "విజయవంతం చేయండి"




సంక్షేమ హాస్టళ్ళ పరిరక్షణ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై
విద్యార్థి పోరుయాత్ర ఎస్ఎస్యు జెండా ఊపి ప్రారంభించిన ఎల్తూరి సాయికుమార్ స్వేరో
వరంగల్, సెప్టెంబర్ 20 (ప్రజా గొంతుక):

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు మరియు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అనేకమైనటువంటి సమస్యలు నెలకొన్న సందర్భంగా శుక్రవారం స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి పోరుయాత్ర అనే పేరిట హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లు గురుకుల పాఠశాలలు ప్రతీ ఒక్కటి తిరిగి ఆ హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలి అనే ఒక సంకల్పంతో యాత్రను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. సంక్షేమ హాస్టల్ల లో మరియు సాంఘిక సంక్షేమ హాస్టల్ల లో విద్యార్థులకు నాణ్యమైన భోజనము మరియు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆ ఒక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేలా ఈ యాత్రను సెప్టెంబర్ 20నుంచి 30 వ తేదీ వరకు కొనసాగించడం జరుగుతోందని అన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క విద్యార్థి పోరు యాత్రను విజయవంతం చేయగలరని హనుమకొండ జిల్లా కమిటీ తరఫున కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి శ్రావణ్, చెట్టుపల్లి శివకుమార్, రవి, సిద్ధు, అన్వేష్, నరేష్, సాయి, బాబు, మహేష్, తరుణ్, మనోహర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కారు బైక్ డీ..



(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 20: నాగార్జున సాగర్ నియోజక వర్గంబీ ప్రతినిధి ::షేక్ షాకీర్

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం లింగంపల్లి వద్ద కారు,బైక్ డీ.. బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి.జానపాటి లక్ష్మణ్(40)గాగుర్తింపు పరిస్థితి విషమం మిర్యాలగూడ ఆసుపత్రికి తరలింపు..

## గ్రామాలల్లో సేహగల్ స్వచ్ఛంద సేవలు అభినందనీయం.




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 20:

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పలు గ్రామాలల్లో సేహగల్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసమూర్తి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వాటర్ కన్జర్వేషన్, కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ ట్యాంక్ యూజర్స్ కార్యక్రమానికి డిఈఈ బుచ్చిబాబు, ఏఈ సునీతతో కలిసి హాజరై మాట్లాడారు.నీటిపారుదల శాఖ అధికారులతో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ నియోజక వర్గ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన బి .జ్యోతి



(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 20:షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం పాల్తితండ గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బి.జ్యోతి నియోజకవర్గ స్థాయి ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ఎన్ సుశీల బి జ్యోతిని పాల్తితండ గ్రామ నాయకులు పాల్తి శంకర్ నాయక్,పాల్తి హరిలాల్ నాయక్, దేగావత్ జగన్ నాయక్,సంఘ బంధం అధ్యక్షురాలు పాల్తి మంజుల, బాణావత్ రతన్ లాల్, పాల్తి పీక నాయక్, బాణావత్ అనిల్ నాయక్, యువకులు ఘనంగా శాలువా స్వీట్ తో సన్మానం చేశారు గ్రామ పిల్లలకు ఉన్నత స్థానంలో చేశారు.ఎదిగేటట్టు తీర్చిదిద్దాలని మనసారా కోరుకుంటున్నాం

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి.

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని, కలెక్టర్ శశాంకను టీయూఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులు కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నాయకులు అమలు చేయాలని కోరారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎంతోమంది కృషి ఉందని, వారందనికీ కాంగ్రెస్ గుర్తిస్తుందని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని, హామీల అమలుకు కాంగ్రెస్ సానుకూలంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, టీయూఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, నక్క జంగయ్యగౌడ్, రవి, అండేకార్ బాబులాల్, పంతులు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య మిత్రులను ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలి కొనసాగుతున్న 3వరోజుసమ్మె

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి::సెప్టెంబర్ 20:షేక్ షాకీర్ ::నల్లగొండ జిల్లా



రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రులను ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు జరుగుతున్న సమ్మె మూడవరోజు కొనసాగింది.ఈ సమ్మె శిబిరానికి హాజరై సత్తయ్య మాట్లాడుతున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రుల సమస్యలు పరిష్కరించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి, ఆర్థిక శాఖ మంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంలో సానుకూలంగా స్పందించి జీవో నెంబర్ 60 ప్రకారం 22,750 వేతనం చెల్లించమని సీఈవో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీ తప్ప అమలుకు నోచుకోపోవడంతో ఆగస్టు 6న ప్రభుత్వానికి, ట్రస్ట్ కు సమ్మె నోటీస్ ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం సమ్మె నోటీసుకు ఎలాంటి స్పందన లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఈ నెల 18 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్ళామని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించి ఆరోగ్య మిత్రుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డిపిఓ క్యాడర్ కల్పించి తక్షణమే 22 ,750 వేతనం అమలు చేయాలని ,అవుట్సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నేరుగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, సీనియారిటీ ప్రకారం ఆరోగ్య మిత్రులకు ప్రమోషన్స్ ఇవ్వాలని, పి. హెచ్.సిలలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రులను తిరిగి పీహెచ్ సి లలో నియమించాలని, విధి నిర్వహణలో మరణించిన ఆరోగ్య మిత్రులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న ఆరోగ్య మిత్రుల చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, ఆరోగ్య మిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు, కార్యధర్శి బూరుగు సైదులు... రాష్ట్రకమిటి సభ్యులు నరేష్, లింగస్వామి, గోవింద రెడ్డి, ఆరోగ్యమిత్రులు భోజ్యా నాయక్, రవి ,మల్లయ్య , శేకర్, వేణు, రాధ, ఇందిర, మధుసూదన్, వరలక్ష్మి, సంతోష, రోజా తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను..కలిసిన. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్



హైదరాబాద్ సెప్టెంబర్ 20 మినిస్టర్ క్వార్టర్స్ ప్రజా గొంతుక డెస్క్ .

ఈనెల 27న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమానికి రావాలని శుక్రవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.ను. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కలసి శుభాకాంక్షలు తెలిపి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి ఆనంద్ జానకి రెడ్డి అనంతలక్ష్మి గగన్ కుమార్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# పత్రికా విలేకరులకు పిడిఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు జన్మదినం పురస్కరించుకొని,,
ప్రభుత్వ పాఠశాలలో వాటర్ బాటిల్స్ పెన్నులు పెన్సిల్ నోట్ బుక్స్ స్వీట్స్ పంపిణీ.
ప్రజా గొంతుక/ కేసముద్రం/ సెప్టెంబర్ /20



కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్, ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 40 విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్లు పెన్నులు పెన్సిల్ నోట్ బుక్స్ స్వీట్స్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు జన్మదినం పురస్కరించుకొని స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది, నిర్వాహకులు వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పు బోధను అర్థం చేసుకొని భయంతో భక్తితో చదువులో ఉన్నత శ్రేణిలో ఎదగాలని రేపటి మీ ఎదుగుదలకు ఉన్నత స్థితికి నేటి ఈ చదివే పునాదిగా ఉంటుందని, తల్లిదండ్రులకు సమాజానికి గౌరవము కీర్తిని తీసుకురావాలని అందుకు ఈ సమయంలో మీరు మంచిగా చదువుకోవాలని చెడు అలవాట్లకు సెల్ ఫోన్ (మొబైల్) కు దూరంగా ఉండాలని , సేవా కార్యక్రమాన్ని చిన్ననాటి నుండే మీరు అలవాటు చేసుకోవాలని ,మీకు ఉన్నదాంట్లోనే కొంచెం తోటి వారికి లేని వారికి సహాయం చేయడం అలవాటుగా నేర్చుకోవాలని అప్పుడు దేవుని దీవెనలు ఉంటాయని , అందుకు తల్లిదండ్రులు సమాజం సహాయం చేస్తుందని ,ఉన్నత స్థితిలోకి అది మిమ్మల్ని తీసుకువెళుతుందని బనిశెట్టి వెంకటేష్ తెలిపారు, పిల్లల ఆశీర్వాదాలు దేవుని దీవెనలతో సమానమని మీ దీవెనలు మా నాయకుడు అల్లం నాగేశ్వరావుకు, మాకు కూడా కావాలని ,మీ మధ్య అతని పుట్టినరోజు చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు, హెచ్ఎం రాజన్న మాట్లాడుతూ పుట్టినరోజు మా పాఠశాల విద్యార్థిని విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని మా పిల్లలకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్ విజయ ద్వారా ఈ రీతిగా సాయం చేయడం ఆనందంగా ఉందని మరెన్నో సేవ కార్యక్రమాలు చేసి ప్రజలకు ఆదర్శంగా ఉంటున్న మిమ్మల్ని ఆ దేవుడు దీవిస్తాడని, అల్లం నాగేశ్వరావు గారికి మా పాఠశాల తరఫున పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని మీరు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని తెలియజేశారు, అందరూ ఒకేసారి పిల్లలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్ భూలోక రెడ్డి, మేడి ఉపేందర్ చిరుత వెంకటేశ్వర్లు బాల్నెదూడయ్య మాంకాల సారయ్య, మన్నెం శ్రీహరి, పుల్లెంల శ్రీధర్, దేవరాజ్, ఉపాధ్యాయులు ఎం రాజన్న, ఎం శ్రీనివాస్, ఎస్ రఘు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

# వడ్డెర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా పీట్ల మల్లేష్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ వడ్డెర సంఘం అండ్ వడ్డెర చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం దేవేందర్ నగర్ రావి నారాయణ రెడ్డి నగర్ కు చెందిన పీట్ల మల్లేష్ నివాసంలో ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవ సంఘ కార్యక్రమాలు గురించి వివరించి చెప్పడంతో అనంతరం మల్లేష్ మాట్లాడుతూ... తను కూడా వడ్డెర్ల అభ్యున్నతి కోసం వడ్డెర ఎస్టి సాధన కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్రంలో ఉన్న వడ్డెర ప్రజలతో మమేకమై వడ్డెర కుల అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. తదనంతరం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా పీట్ల మల్లేష్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గిరిశెట్టి రాజు,రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు దండుగుల మహేష్, స్థానిక వడ్డెర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దతుప్రా గ్రామంలో వినాయక లడ్డు ఏ3,20,000 రూపాయలకు-





వేలం పాటలో లడ్డును సొంతం చేసుకున్న దిద్యాల యాదగిరి
ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ విద్యాల జయమ్మ శ్రీనివాస్,లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ఎండి రామరాజ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మండలంలోని పెద్ద తుప్రా గ్రామంలో గల వినాయక విగ్రహ నిమజ్జనం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో బాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయక ప్రసాదమైన లడ్డూను వేలం వేశారు. ఈ వేలం పాటలో దిద్యాల యాదగిరి, 320000 రూపాయలకు లడ్డూ కైవసం చేసుకున్నారు. గ్రామంలో వేలం పాటలో లడ్డు తనకు లభించడం సంతోషంగా ఉందని , ఆ భగవంతుని దయ అందరిపై ఉంటుందనీ ఆకాంక్షించారు.వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.విద్యాల శ్రీనివాస్, మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు. గణేశుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామ్రాజ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విగ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి ఇన్స్పెక్టర్ ఐ జగదీశ్

కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు



జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల మండల ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఐ జగదీశ్ అన్నారు,ఈ నెల 18 నుండి 28వ.తేదీ వరకు అమనగల్లు కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు,పలురకాల పాత కేసులను పరిష్కరించుకోనేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు,గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి,క్రిమినల్ కేసులు.సివిల్ కేసులు,భూతగాద కేసులు,యాక్సిడెంట్ కేసులు,కుటుంబ తగాదాల కేసులు,చిన్న చిన్న దొంగతనాల కేసులు,ఇంతవరకు పరిష్కారం కానీ ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు,ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు,స్నేహాభావంతో మెలగడానికి లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారుఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని ఇన్స్పెక్టర్ గారు స్పష్టం చేశారు,చట్టసమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే దీని ముఖ్య ఉద్దేశమని మాడుగుల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఐ జగదీశ్ అన్నారు.

## వాష్ రూమ్ వెళితే ఫోటోలు తీస్తున్నారన్న విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని మండలఅధికారి కి వినతి పత్రం




(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 20: నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి ::షేక్ షాకీర్

విద్యాశాఖవిద్యార్థీనీలు వాష్ రూమ్ వెళ్ళితే పోటోలు తిసుకున్నారన్న ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ ఎస్ఎఫ్ఐజిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్

పెద్దవూర.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దవూర మండలం లో గర్నెకుంట దగ్గర ఉన్న సెయింట్ థామస్ పాఠశాలలో విద్యార్థినిలు వాష్ రూమ్ వెళితే ఫోటోలు తీస్తున్నారన్న విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని మండల విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ బీమా స్కీములను సద్వినియోగపరుచుకోవాలి : దాదాపూర్ టీజీబీ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పి ఎం జె జె బి వై 18 నుండి 55 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు వ్యక్తిగతంగా ప్రతి సంవత్సరం 436/- రూపాయల ప్రీమియం చెల్లించి భీమా నమోదు చేసుకోగలరని మరియు ప్రధాన మంత్రిసురక్ష బీమా యోజన పథకం పి ఎం ఎస్ బి వై ప్రకారం ప్రతి సంవత్సరం 20/- బీమా చెల్లించే విధంగా తమ బ్యాంకులో ఖాతాదారులు సంబంధిత పత్రాలపై సంతకం చేసి ఆటో రెన్యువల్ ఆప్షన్ ఎంచుకుంటే ప్రతి వ్యక్తి తన కుటుంబానికి బీమా భరోసా ఇవ్వడం జరుగుతుందని కావున ఏ బ్యాంకు ఖాతాదారుడైన సరే అందరూ తప్పకుండా తమ తమ బ్యాంకులలో ప్రభుత్వ బీమా పథకాలను వినియోగించుకోవాలని దాదాపూర్ గ్రామ టీజీబీ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొంటూ ఇటీవల మరణించిన మహమ్మద్ గౌసియా బేగం %ఔ/ా% సాదిక్. నమోదు చేసుకున్న బీమాకు ఇటీవల 2 లక్షల రూపాయలు నామిని అయిన కుమారుడు సద్దాం కి వచ్చినాయి. కావున ఇలాంటి అనివార్య సంఘటనలో పేద ప్రజలకు ప్రభుత్వ బీమా అనేది భరోసాను ఇస్తుందని తెలియజేస్తూ దాదాపూర్ బ్యాంకు టీజీబీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి. తెలియజేస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్క బ్యాంకు ఖాతాదారుడు ప్రభుత్వ బీమాను నమోదు చేసుకోవాలని సూచించారు.

## నిధులు మంజూరు కొరకు కృషి చేస్తాను

రెండో విడత దళిత బంధు నిధులు మంజూరు చేపించండి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట లో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ రెండో విడుత దళిత బంధు నిధులు విడుదల చేయాలనీ వినతిపత్రం ఇచ్చారు. దళిత బందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సాధన సమితి సభ్యులు. జమ్మికుంట లో వోడితల ప్రణవ్ కలిసిన దళిత బంధు కాంగ్రెస్ పార్టీ సాధన కమిటీ మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు వినతిపత్రం ఇచ్చారు.తొందరగా నిధులు విడుదల చేయాలనీ వారు కోరారు.ఈ సందర్భంగా వోడితల ప్రణవ్ మాట్లాడుతూ మీ సమస్య ను ముఖ్యమంతి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు దృష్టికీ తీసుకొని వెల్లి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని వారికీ హామీ ఇచ్చారు.వోడితల ప్రణవ్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర ఇంచార్జ్ అట్రాసిటీ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్, సుంకరి రమేష్, గూడెపు సారంగ పాణి,పుల్లూరి స్వప్న- సాధనందం బోయిని రాజకుమార్ అకినపల్లి సుజాత- భద్రయ్య రాచపల్లి సధయ్య చిలుముల వసంత- రామస్వామి సాలిగంటి సతీష్ బోయిని అంకుస్ నాగిల్ల ఓంకార్ కొండ్రు బిక్షపతి బండారి శంకర్ బత్తుల లక్ష్మణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు

## రక్తదాన శిబిరం లో పాల్గొన్న రాష్ట్ర గిరిజన మోర్చా మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్





(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 20 :షేక్ షాకీర్

హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సేవా మహా యజ్ఞం బర్కత్ పుర కార్యాలయంలో పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశం ముఖ్య ఉద్దేశం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సెప్టెంబర్ 17న జన్మదిన సందర్భంగా వారం రోజుల పాటు నుండి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతలరామచంద్ర రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కీర్తి రెడ్డి, సమత , అనంతలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ డివిజన్లో "ఈద్ మీలాద్ ఉన్ నబీ"



ముఖ్య అతిధిగా కోలన్ హన్మంత్ రెడ్డి
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లో శుక్రవారం "ఈద్ మిలాద్ ఉన్ నబీ" పండుగ సందర్భంగా అంబేద్కర్ నగర్ మస్జిద్ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మస్జీద్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుగు రాధా కృష్ణ, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజీజ్, సయ్యద్ అన్వర్, షేక్ ఖయూం పాషా, జేసీ పాల్, మసీద్ సద్దార్ మహ్మద్ సలీమ్ సబ్, మగ్ధూమ్ సబ్, సమద్, ఘనీ పాషా, ఇర్ఫాన్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :

డిండి ఆదర్శ కళాశాలలో ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఆదర్శ కళాశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు కావాలని ఎవరైనా ఇంట్రెస్ట్ ఉన్న ఉపాధ్యాయులు పి జి టి తెలుగు01, పిజిటి ఇంగ్లీషు01, టీజీటీ ఇంగ్లీషు01, పిజిటి మ్యాస్ 02, పిజిటి కామర్స్01, పిజిటి ఎకనామిక్స్01,సంబంధిత సబ్జెక్టులకు ఉపాధ్యాయులు కావాలని విద్యాహర్హత పీజీ బీఈడీ టేటు కలిగి ఉన్న ఉపాధ్యాయులు ఈనెల 23 లోపు ఆదర్శ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి కోరారు.



## స్వచ్ఛత హి సేవా స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత

ప్రజా గొంతుక న్యూస్:: సెప్టెంబర్ 20: ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా





నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మరియు పురపాలక సంఘం హాలియా కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ,పరిసరాల పరిశుభ్రత మరియు తడిచెత్త పొడి చెత్త ను వేరు చేయు విధానాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో హలియా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవి కుమార్,మున్సిపల్ స్టాఫ్, మెప్మా స్టాఫ్, జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ గుండా కృష్ణమూర్తి ,,హైస్కూల్ స్టాఫ్ మరియు పాల్గొనడం జరిగింది.

## ప్లాస్టిక్ కు బై బై చెప్పండి....




మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ప్లాస్టిక్ కవర్లకు బై బై చెప్పాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మహిళా సంఘ సభ్యులతో అన్నారు. శుక్రవారం జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు ప్లాస్టిక్ నివారణపై మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలోని సంఘ సభ్యులు చెత్తను వేరుచేయాలని తడి తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. కూరగాయలు, కిరాణ సామాన్లుకొనేందుకు వెళ్ళేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాకుండా జ్యూట్ బాగ్స్ ఉపయోగించాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటికప్పుడు నీరును పారబోయలన్నారు. లేనియెడల దోమలు వ్యాప్తి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఇంచార్జి టి.ఎం.సి. మానస, హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సీఎల్ఆర్పీ జ్యోతి, ఆర్పీలు ఉమాదేవి, విజయలక్ష్మి, అనుష, భాగ్యలక్ష్మి, షాహీనలతో పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అమెజాన్ ఆన్ లైన్ షాపింగ్ లో ఘరానా మోసం



టీ షర్ట్స్ బుక్ చేస్తే కాళీ వట్టను పంపిన వైనం
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

అమెజాన్ ఆన్లైన్ షాపింగ్ లో 548 రూపాయల విలువ చేసే టీ షర్టు బుక్ చేస్తే విచిత్రంగా వట్టకి ప్లాస్టర్ వేసి డెలివరీ చేసిన ఘటన ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో చోటు చేసుకుంది..బాధితుడు రహమాన్ ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం 548 రూపాయల విలువ చేసే టీ షర్ట్ బుక్ చేయగా వాటికి బదులుగా కాలి వట్టకి స్టిక్కర్లు వేసి డెలివరీ చేసినట్లుగా బాధితుడు తెలిపాడు.. తను చేసిన టీషర్టు ఇంత చిన్న పరిమాణం లో రావడం తో కంగుతిని ప్యాక్ ఓపెన్ చేయకుండానే అమెజాన్ అప్ లో ఐటమ్ రిటర్న్ పెట్టగా కొరియర్ బాయ్ రావడంతో అతని ముందే ప్యాకింగ్ ఓపెన్ చేయగా అందులో కేవలం స్టిక్కర్ బొమ్మ వచ్చిందని బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎంతో నమ్మకంగా ఉన్న అమెజాన్ ఆన్ లైన్ షాపింగ్ లో కూడా ఇలాంటి ఘరానా మోసాలు తలెత్తడంతో విస్మయానికి గురిచేస్తోందని అన్నారు..ఎంతో మంది వినియోగదారులను మోసం చేస్తున్న ఇలాంటి ఆన్ లైన్ షాపింగ్ సంస్థలపై తాను వినియోగదారుల ఫోరంలో కేసు వేయనునట్లు ఈ సందర్భంగా తెలిపారు...

# నవోదయ సైనిక్‌స్కూల్‌గురుకులాలు“ఏర్పాటు చేయాలి”

ప్రతీ ఒక్క గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచాలి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కు వినతి సమర్పించినఎబిఎస్ఎఫ్ ఇంటర్నేషనల్ స్వేరోస్ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్

వరంగల్, సెప్టెంబర్ 20 (ప్రజా గుంతుక):



ఎంపీ పోరిక బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్

స్వేరోస్ ఇంటర్నేషనల్ మరియు హనుమకొండ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యే నవోదయ, సైనిక్ స్కూల్ లను ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేయాలని పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి నవోదయ ,సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని అందులో చదువుతున్న విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచి అర్హులైన విద్యార్థులను ఆదుకునే విధంగా పార్లమెంటులో చర్చించి విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలు మరియు గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారనీ అదేవిధంగా అన్ని గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా ఎంపీని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొగ్గేల వినయ్, సునీల్ నాయక్, వెంకట్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ద్వారా చిన్నారులకు మనోవికాసం

పెద్దపాపయ్యపల్లిలో శుక్రవారం సభ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం సభ, పోషణ మాసోత్సవం కార్యక్రమాల్లో భాగంగా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీలో చక్కటి భోధన ఉంటుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వాసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో శుక్రవారం శుభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని ఆదేశించారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.అనంతరం గర్భిణీలకు సీమంతం చేసిన కలెక్టర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, సిడిపిఓ సుగుణ, తహసిల్దార్ కనుకయ్య, ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహణ

ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 20/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కళాశాలనును సందర్శించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలలోలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వెంటనే ప్రవేశపెట్టాలన్నారు అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్స్ రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉధృతం అవుతాయని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శాయంపేట మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఇస్మాయిల్ సిద్ధార్థ హరి రాజ్ కుమార్ సందీప్ అనూష ప్రవళిక మానస ఎండి ఖలీల్ జి మహేందర్ ఎండి అయ్యాన్ ఎస్కే సమీర్ యాసీరిన్ గణేష్ రాజ్ కుమారి ఆశ్రిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నేటి రాష్ట్ర బంద్ ని విజయవంతం చేయండి

ఆదివాసీ హక్కుల పోరాట సమితి,తుడుం దేబ్బ,రాయి సెంటర్ రాజ్ గొండ్, వాటి అనుబంధ సంఘాలు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా



మంచిర్యాల శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి,తుడుం డెబ్బ,రాయి సెంటర్ రాజ్ గొండ్, వాటి అనుబంధ సంఘాల నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళపై కృరమైన జంతువులాగ హత్యాచారం చేసి హత్య హత్యానికి పాల్పడిన వారిని మగ్దుమ్ ని వెంటనే ఉరితీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ హత్యాచారం చేసి హత్య యత్నం చేసిన మగ్దుమ్ ని ఉరితీయటంలో కానీ మెరుగైన వైద్య సౌకార్యాల కల్పనలో కానీ, కుటుంబాన్ని ఆదుకోవడంలో కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం తో నిరసనగా శనివారం భారత్ బంద్ కి పిలుపు నివ్వటం జరిగిందన్నారు.శనివారం ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే భారత్ బంద్ కి సహకరించాలని వర్తక వాణిజ్య సంఘల నాయకులను,విద్య సంస్థల యాజమాన్యాలను,విద్యార్థి ఉపాధ్యాయ,సంఘాల ను కోరారు.

మేము చేసే న్యాయమైన పోరాటానికి ప్రజా సంఘాలు,కుల సంఘాలు, మేధావులు అందరూ పాల్గొని మద్దతు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమితి నాయకులు కుడిమెత తిరుపతి, సోయం జంగు,వి. కిషన్, ఆడ జంగు,పెందుర్ హన్మంత్,అలం బాపు, పెంద్రం హన్మంత్,కోడప అనిల్, కుర్సెంగ తిరుపతి,

పెంద్రం తిరుపతి, వల్క చిలుకయ్య,ఆత్రం రఘుపతి, గావిడి మల్లేష్, కొరితే బాపు రావు,పెద్ది భార్గవ్, తొడం రాజ్ కుమార్, మేసినేని అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనగరంలో ఫ్రైడే డ్రై డే



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలోనూ, ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలోనూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టి, ఆయిల్ బాల్స్ వేసి, తిమోఫాస్ చల్లించారు. గ్రామంలోని ఇళ్లను సందర్శించి ఫీవర్ సర్వే నిర్వహించారు. సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని తద్వారా దోమల వలన వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని, ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే ఆశా కార్యకర్తను కానీ ఏఎన్ఎం కానీ సంప్రదించాలని, ఆర్ఎంపీ డాక్టర్లను సంప్రదించవద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. అదేవిధంగా లక్ష్మీనగరం ఏకలవ్య పాఠశాలలో దోమల వ్యాప్తి చెందకుండా పైరిత్రం స్ప్రేయింగ్ చేయించారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలోని ఆర్ఎంపీ క్లినిక్ లను సందర్శించి యాంటీబయటిక్స్ స్టెరాయిడ్స్ ఇంజక్షన్స్ ఇవ్వద్దని పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఎంపీ డాక్టర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీను నాయక్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, రవీంద్ర కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:

డిండి మండలం రాస్య తండాకు చెందిన కట్రావత్ శ్రీను నాయక్ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో శుక్రవారం శ్రీను నాయక్ ని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీను నాయక్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ ఆపది వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు మాధవరం శ్రీనివాస్ రావు,గొడుగు వెంకటయ్య, వాడిత్య బాలు తదితరులు ఉన్నారు.

# సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

16 వార్డ్ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి అన్నారు. శుక్రవారం వార్డులో మహాలక్ష్మి (సిలిండర్ల సబ్సిడీ) కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహాలక్ష్మి కార్డులను అర్హులైన మహిళలందరికీ మంజూరు చేశారని తెలిపారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు కృషితో నియోజకవర్గంలో పాటు కోరుట్ల మున్సిపాలిటీకి అత్యధిక మహాలక్ష్మి కార్డులు మంజూరు అయ్యాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందున్నారని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమాన్ని అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలకులు అభివృద్ధిని మరిచి కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. మహాలక్ష్మి కార్డులు అందరి వారు మరోసారి సరైన పత్రాలను జత చేసి మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. అర్హులందరికీ మహాలక్ష్మి కార్డులను అందించేందుకు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అందరికీ అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్ పి పావని కాంగ్రెస్ యూత్ నాయకుడు బలిజ శివ ప్రసాద్, కంబ ఆనంద్, గురువంతుల సత్తయ్య, కండ్లే నరేష్, మైస రాజేష్, సదుల ప్రకాష్, ఎండి కిజర్ ,గని బాయ్, శివ ఇంటి పేరు శివ ,పసుల రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం ద్వారా వంటగ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే పంపిణీ చేయాలని లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందని అందులో భాగంగా అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం లబ్ధిదారులకు అందజేసినట్లు 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళా సాధికారిక దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడం కోసం వారికి కాలుష్య రహిత వంట వండుకోవడానికి ఈ పథకంలో ఎంపికైన కుటుంబాలకు వినియోగం ఆధారంగా ఎల్పిజి సిలిండర్ లో పరిమితం చేయబడతాయని లబ్ధిదారులు సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ అవుతుందన్నారు ఒకవేళ జమకాని లబ్ధిదారులు ఉన్నట్లయితే ప్రొసీడింగ్ పత్రాలలో ఉన్న ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి మన ఖాతాకు సబ్సిడీ అమౌంట్ను క్లియర్ చేసుకోవచ్చునన్నారు ఈ సబ్సిడీ మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈకార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ వార్డు ఇంచార్జ్ జగ్గల్ల రమేష్ ఆర్పీలు వనిత లావణ్య తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛత హి సేవ 2024 లో పాల్గొని
## కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుదాం






ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణం లో శుక్రవారం రోజున కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0 లో భాగంగా కల్లూరు రోడ్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాల మరియు గడి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.అంతేకాకుండా పాఠశాల విద్యార్థు లు స్వచ్ఛందంగా పాఠశాల పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందని మున్సిపల్ అధికారులు తెలిపారు.గడి స్కూల్ విద్యార్థులకు స్వచ్ఛతపై మరియు ఇంటి నుంచి వచ్చే చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించి,వ్యాసరచన పోటీ నిర్వహించారు.ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమము లో భాగం గా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు పట్టణంలోని ప్రజలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ పట్టణమును పరిశుభ్రంగా ఉంచడం కోసం కృషి చేయడం జరుగుతుందని,మరియు అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతపై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గోనెల మహేష్,పాఠశాల ఉపాధ్యాయులు సురేందర్,ఫాతిమా,ధన లక్ష్మి , మున్సిపల్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# గద్వాలటౌన్ఎస్ఐగాకళ్యాణ్ కుమార్



గద్వాల పట్టణ ఎస్సై శ్రీనివాస్,మహబూబ్నగర్ కు బదిలీకాగాగద్వాల పట్టణ నూతన ఎస్సైగా కళ్యాణ్ కుమార్ నియమితులయ్యారు.

# భారతీయ జనతా పార్టీ అత్యంత ప్రజాదరణ గల పార్టీ



/ఏ వి ఎన్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ
ప్రజా గొంతుక న్యూస్ /

భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపల్ లక్కారంలోని పోలింగ్ బూత్ నెంబర్ 54, 55 లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి విచ్చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది. యావత్ ప్రపంచంలో భారతీయ జనతా పార్టీ అత్యంత ప్రజాదరణ గల పార్టీ అని, ప్రతి కార్యకర్త కూడా ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదును ఒక పండగలా నిర్వహించాలి అని, రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలలో 10 నెలల కాలంలోనే వ్యతిరేకత ఏర్పడినదని, బిఆర్ఎస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదని, ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీని ఆదరిస్తున్నరని, అందుకే గత పార్లమెంట్ ఎన్నికలలో అధికార పార్టీతో సమానంగా బిజెపికి ఎనిమిది సీట్లు వచ్చినయ్ అని, రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటర్లు బిజెపికి ఓటు వేయడానికి సన్నద్ధంగా ఉన్నారని, కాబట్టి మున్సిపాలిటీలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగుని శంకర్ దర్శనం వేణు, బత్తుల జంగయ్య గౌడ్, ఆలే చిరంజీవి, ఉడుగు వెంకటేశం గౌడ్, కైరం కొండ అశోకు, దాసోజు బిక్షమాచారి, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, పాలెం అశోక్, కానుగు కొండల్, కానుగు శేఖర్, ఆవుల మల్లేశా, గుండెబోయిన లింగస్వామి, ఆకుల అనంతరెడ్డి, ఆకుల శ్రీనివాసరెడ్డి, సురుకంటి భూపాల్ రెడ్డ, పగిడోజు శివ చరణ్ చారి, గుండెబోయిన శంకర్ యాదవ్, గుండెబోయిన లింగస్వామి, లింగస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోకో వాలీబాల్ జిల్లా స్థాయి
## పోటీలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి పోటీలు తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన కబడ్డీ కోకో వాలీబాల్ నందు త్రినిటీ విద్యాసంస్థల బాల బాలికలైన అండర్ 14 బాలికల కోకో విభాగంలో ఎం .లోహిత ,అండర్ 14 బాలుర విభాగంలో ఎన్. మనీ శ్రీకర్ ,అండర్ 17 బాలుర కోకో విభాగంలో ఎన్ .చరణ్, పి.వినీల్, అండర్ 14 బాలుర కబడ్డీ విభాగంలో జి కౌశిక్ ,ఎస్ నరసింహ, కే మనోజ్, అండర్ 17 బాలుర విభాగంలో ఎస్ శ్రీహర్ష, జై రజనీకాంత్ లో జిల్లా స్థాయికి ఎంపికైన సందర్భంగా వీరిని త్రినిటీవిద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జనిమంజుల,విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, కిరణ్ ,వెంకటేష్, కరుణాకర్, సుమతి ,వినోద ,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి భూక్య నాయక్ ,జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు భార్గవి, వ్యాయామ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు లింగయ్య, కృష్ణయ్య, సునీత ,శ్రీదేవి పాల్గొన్నారు

# మందోళ్లగూడెం,సింగరాయచెర్వు
## గ్రామలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలంలోని మందోళ్లగూడెం, సింగరాయచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో గల బూత్ నెంబర్ 10,11 బూత్ అధ్యక్షులు సప్పిడి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కేతపల్లి జనార్దన్ రెడ్డి, నల్గొండ బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో సభ్యత్వాన్ని తీసుకొని పార్టీకి అండగాఉండాలని కోరారు. "గ్రామ పంచాయతీల అభివృద్దే దేశం యొక్క లక్ష్యమని" తెలిపారు. అనంతరం బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోనే సభ్యత్వ నమోదులో చౌటుప్పల్ మండలం అగ్రగామిగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ప్రజాసమస్యలు తీర్చడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం,జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య, అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగస్వామి, ఉపాధ్యక్షులు డి. వేణు,అశోక్ గౌడ్,ఒబీసీ మోర్చా పి. శ్రీనివాస్,ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పబ్బతి శేఖర్,ఒబీసీ మోర్చా జిల్లా కోశాధికారి రాధారపు సత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మిర్యాల రవి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, బీజేవైఎం జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ బాతరాజు వెంకటేష్.మండల కార్యదర్శి టీ. శ్రీనివాస్ నాయకులు ఎం వెంకటరెడ్డి, వై సత్తయ్య,ఎం బీరప్ప బీ మల్లేష్, కే వికాస్, జి రాజు అనిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఉద్యమకారులు

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర మంత్రి ఉద్యమకారుడు రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని .పోరాటం చేసి పార్లమెంట్లో అనేకసార్లు ఉద్యమాలు ఉధృతంగా చేసిన.పొన్నం. ప్రభాకరును. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర.మహిళా నాయకురాలు. జానకి రెడ్డి అనంతలక్ష్మి లు శుక్రవారం.మర్యాదపూర్వకంగా.కలసి శుభాకాంక్షలు తెలిపారు అలానే ఉద్యమకారుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హామీలను అమలు చేపియాలని కోరారు



# కళ్యాణ లక్ష్మి - షాది ముభారఖ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ఎలిగేడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ. 28,03,248/- విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బషీర్, లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.





# శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి, జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి గాంధీ పార్క్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా పూజలు జరిపి అనంతరం అన్న ప్రసాదం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ శివాజీ యూత్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్ రెడ్డి కౌన్సిలర్సు పరమేష్ బోడిగె అరుణ బాలకృష్ణ కామి శెట్టి శైలజ భాస్కర్ గుప్తా దండ అరుణ్ కుమార్ మరియు మంచి కంటి భాస్కర్ గుప్తా మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ జక్కర్తి శేఖర్ దీప రాజు ఊరు వెంకటేశం గౌడ్ ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు మల్లేష్ గౌడ్ దాచేపల్లి ప్రకాష్ కాసుల వెంకటేశం పుష్కల రమేష్ డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ మంచి కంటి భాస్కర్ గుప్తా కంచర్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టుకు నెలవారిగా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టుకు నెలవారిగా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ఆయన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు ,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్రస్థాయి ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలకు సాగునీరు అందించనున్న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్నేవారిపల్లి వద్ద ఉన్న ఎస్.ఎల్.బి.సి సొరంగంను పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతినెల 14 కోట్ల రూపాయలు అవుతాయని ఇరిగేషన్ శాఖ అధికారుల అంచనాల మేరకు ప్రతినెల క్రమం తప్పకుండా 14 కోట్ల రూపాయల నిధులను ఆర్థిక శాఖ ద్వారా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ,ఒక క్యాలెండర్ ను ఏర్పాటు చేసుకొని టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అంతేకాక డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ను సైతం పూర్తి చేస్తామని, భువనగిరి, నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపడుతామని తెలిపారు. నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. అలాగే బ్రాహ్మణ వెల్లెముల, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయిపల్లి కాలువ, బునియాధిగాని కాలువ లను పూర్తి చేస్తామని చెప్పారు. అంతేకాక ఆయా ప్రాజెక్టుల కింద పెండింగ్లో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు సైతం ప్రాధాన్యత నిచ్చి పరిష్కరిస్తామన్నారు. నీళ్ల కోసం తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ధ్యేయమని ,అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను విభజించుకొని నిధులను మంజూరు చేసి వాటి పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఎస్ ఎల్ బి సికి సంబంధించిన మిషన్ రిపేరికి అమెరికాకి వెళ్లి బేరింగ్ తెచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, అంతేకాక 42 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేశామని ఆయన తెలిపారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను చేస్తూనే టన్నెల్ పనులకు సంబంధం లేకుండా సాగునీరు వచ్చే లిఫ్ ఇరిగేషన్లకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ఫారెస్ట్ క్లియరెన్సును పూర్తి చేయాలని, అలాగే నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ లెఫ్ట్ కెనాల్ లైనింగ్ పూర్తి చేయాలని, హై లెవెల్ కెనాల్ కు సంబంధించి భూసేకరణ, అటవీ భూముల అనుమతి వంటి వాటికి ప్రత్యేక అంచనాలను రూపొందించి పంపాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో కోరారు. నక్కలగండి,ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి వాటికి ఒకే ఫైల్లో ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే మంజూరు చేస్తామని, అలాగే ఎస్ ఎల్ బి సి కి ప్రతినెలా అయ్యే బిల్లులను ఆర్థిక శాఖ నుండి ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామన్నారు. ఎస్ ఎల్ బి సి ప్రపంచంలోనే అతిపెద్ద గ్రావిటీ కెనాల్ అని,నాలుగు లక్షల ఎకరాలకు నీరందించే ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమై ప్రాజెక్టు వ్యయం 4000 కోట్లకు పెరిగిందని అన్నారు. తాము చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమంలో మిగిలిన 30,40 శాతం ప్రాజెక్టులన్నింటితోపాటు, గత ప్రభుత్వం చేపట్టిన వాటిని సైతం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బిసి టన్నెల్ పనులకు సవరించిన అంచనాల ప్రకారం 4400 కోట్ల పెంచి శుక్రవారం జరిగే క్యాబినెట్ మీటింగ్ లో మంజూరు చేస్తామని ప్రకటించారు. సొరంగం పనుల కోసం అయ్యే ఖర్చును ఏజెన్సీకి సాధ్యమైనంత త్వరగా చెల్లిస్తామని, ఎట్టి పరిస్థితులలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ద్వారా 2027 సెప్టెంబర్ 20 నాటికి సాగు నీటిని అందిస్తామని ఆయన తెలిపారు. ఇకపై డిండి ప్రాజెక్టుపై ప్రతివారం సమీక్షించాలని ఇరిగేషన్ సెక్రటరీని ఆదేశించారు. ఎస్ఎల్బీసీ తో పాటు, డిండి ప్రాజెక్టును సైతం ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని అన్నారు . పెండింగ్లో ఉన్న అటవీశాఖ అనుమతులు తీసుకువచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో చర్యలు తీసుకుంటామని ,ఈ విషయమై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి ని కోరారు. రెండువైపులా యుద్ధ ప్రాతిపదికన సొరంగం తవ్వకం పనులు చేపట్టాలని, డిండి ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా తమ ప్రభుత్వం తీసుకుంటుందని, తగిన స్థాయిలో నిధులు ఇచ్చి పూర్తి చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో ఉన్న పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ , బునియాది గాని కాలువలు గ్రావిటీ ద్వారా నీటిని అందిస్తాయని, ఈ మూడు కాలువల ద్వారా 365 రోజులు సాగునీరు అందించే అవకాశాలు ఉన్నందున వీటికి వెంటనే ఆమోదం ఇవ్వాలని ఉపముఖ్యమంత్రితో కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులకు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్ని వేగవంతం చేసేందుకు ప్రత్యేకించి ఎస్ఎల్బీసీ వద్ద సమీక్షను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అన్ని నియోజకవర్గాలలోని ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని చెప్పారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి హై లెవెల్ కెనాల్ కు సంబంధించి మరమత్తులో ఉన్న 4 వ పంపును మూడు రోజుల్లో మరమ్మత్తు పూర్తి చేసి తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.ఉదయసముద్రం ,బ్రాహ్మణ వెల్లెముల కింద భూసేకరణకు సంబంధించి 37 కోట్ల రూపాయలు విడుదల చేస్తే రెండు నెలల్లో చెరువులన్నింటిని నింపుతామని ,దీని ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి మండలాల్లో సుమారు 70000 ఎకరాలు చెరువుల ద్వారా పండుతాయని తెలిపారు. ఏఎంఆర్పి శాశ్వత పరిష్కారం కాదని గతంలోనే తాను గుర్తించానని,అందుకే ఎస్ఎల్ బిసీ మాత్రమే శాశ్వత పరిష్కారంగా భావించి 2004లో మేనిఫెస్టోలో చేర్పించడం జరిగిందని, శ్రీశైలం నీరు డెడ్ స్టోరేజ్ కి వెళ్లినప్పటికీ ఎస్ ఎల్ బి సి ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు నీరు అందించవచ్చు అని, ఎస్ఎల్బీసీని త్వరితగతిన పూర్తి చేసేందుకు నేలకు 30 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి తో కోరారు. అలాగే నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యతపై పూర్తి చేయాలని ,ప్రతి నెల ఎస్ఎల్బీసీని సమీక్షించాలని కోరారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఓవర్ ఫ్లో అవుతున్నందున గొట్టిముక్కల, సింగరాజుపల్లి రిజర్వాయర్లను నింపుకోవచ్చని, అలాగే పిల్లాయిపల్లి కాలువ, బునియాధిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ,డిండి ఇతర ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర స్థాయిలో ఫారెస్ట్ క్లియరెన్సుకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఇరిగేషన్ శాఖ మంత్రికి సూచించారు .గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నల్గొండ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పెండింగ్ లో పడ్డాయని తెలిపారు దేవరకొండ నియోజకవర్గంలో కొత్తగా మూడు లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రితో కోరారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు నీరు అందేందుకు మోటార్లను నియంత్రించాలని అప్పుడే చెరువులను నింపుకోవచ్చని అన్నారు.తుంగతుర్తి ,మద్దిరాల మండలాలలో సాగునీరు అందించేందుకు ప్రతిపాదించిన కేతిరెడ్డి కాలువ 50 ఏళ్లుగా ఎవరు పట్టించుకోలేదని, 13 కోట్ల రూపాయలు విడుదల చేస్తే కాలువ లైనింగ్ పూర్తిఅవుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇదివరకే మంజూరై పరిపాలన అనుమతి వచ్చిందని, త్వరలోనే దానికి శంకుస్థాపన చేయాలని కోరారు .అలాగే తన నియోజకవర్గంలో డిండి ప్రాజెక్టుకు సంబంధించి హై లెవెల్ బ్రిడ్జ్ ని మంజూరు చేయాలని, ఒకటవ డిస్ట్రిబ్యూటరీని ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న భూసేకరణను పరిష్కరించాలని ,అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ నక్కలగండి ప్రాజెక్టు కింద ఆర్ అండ్ ఆర్ లో భాగంగా మన్నేవారిపల్లె కింద ఇండ్లు కోల్పోయిన వారికి ఇచ్చినట్లుగానే నష్టపరిహారం ఇవ్వాలని ,అలాగే వివిధ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టుల కింద భూములు, ఇండ్లు కోల్పోయిన కుటుంబాలలో గతంలో మైనర్లుగా ఉన్నవారు ప్రస్తుతం మేజర్లుగా అయినందున వారిని కూడా నష్టపరిహారం, ఉపాధి జాబితాలో చేర్చాలని, పెళ్లి పాకుల కాల్వ కింద రీ సర్వే చేయించి అర్హత ఉన్న వారందరికీ ఆర్ అండ్ ఏర్పాటు చేయాలని, అలాగే ఈదుల గండి పై సైతం రీసర్వే చేయించి ఆర్ అండ్ ఆర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, సింగరాజుపల్లి రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, నక్కలగండి కింద ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలని ,డిండి కింద 400 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉందని వారికి పునరావాసం కల్పించాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫారెస్ట్ క్లియరెన్స్ ను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సవరించిన అంచనాలను తయారు చేస్తున్నారని తెలిసిందని ,ఈ ప్రాంతంలోని రైతులు, గిరిజనులకు ఉపయోగపడే విధంగా నూతన ప్రతిపాదనలు ఉండాలని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అంతకుముందు చీఫ్ ఇంజనీర్ వి. అజయ్ కుమార్ నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం ఉమ్మడి జిల్లాలో విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా యస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ, నల్గొండ జిల్లా ఎస చంద్ర పవార్, అదనపు కల అచ్చంపేట కల్వకుర్తి ఆర్డిఓలు మాధవి, శ్రీను, ఎస్ ఎల్ బి సి నిర్మాణ సంస్థ జయప్రకాష్ పంకజ్ గౌర్, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.





## సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సర్వ సభ్య సమావేశం సందర్భంగా సహకార సంఘం వారు ఎమ్మెల్యేకి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..రైతన్నలను ఏకం చేస్తూ రైతుల అందరిని ఒకే వేదికపై తీసుకువచ్చే సహకార సంఘాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. రైతుల పంటల కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి మరియు రైతులకు సహకార సంఘాలు వారదిలగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రైతు రుణాల విషయంలో కూడా సహకార సంఘాలు ఎంతో తోడ్పడుతున్నాయి అని అన్నారు. రైతు సోదరులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దే అని రైతు రుణమాఫీ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న మాటలు బోగస్ మాటలని విమర్శించారు. గత పాలకుల హయంలో రైతుల పంటల విషయంలో తరుగు పేరిట రైతులను నట్టేట ముంచారని విమర్శించారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ వర్షాకాలపు సన్న రకం వడ్లకు రూ. 500 బొనస్ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సహకార సంఘం సభ్యులు, రైతులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## జెమిలి ఎన్నికల విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

ఎండి.జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి

మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఉన్నత స్థాయి కమిటీ దేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశ ఫెడరల్ విధానానికి విగాథం కలుగుతుందని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనదని అందరు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు శుక్రవారం రోజున పులిగిల్ల గ్రామంలో సిపిఎం నాయకులు కళ్ళెం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఎం గ్రామశాఖ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకురావడం వల్ల దేశంలోని ఐక్యతకు ఫెడరల్ స్ఫూర్తికి విగాథం కలిగే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల ఐదు సంవత్సరాలు పరిపాలించవలసిన ప్రభుత్వాలు రెండూ లేదా మూడు సంవత్సరాలు మాత్రమే అవసరమైతే ఒక సంవత్సరం మాత్రమే పదవీకాలంలో ఉంటాయని దీని ద్వారా రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని వారు అన్నారు. జెమిలి ఎన్నికల విధానం ద్వారా ఆర్టికల్ 83, ఆర్టికల్ 172ను సవరించాల్సిన పరిస్థితి వస్తుందని రాజ్యాంగంలోని మార్పులకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమని వారు అన్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి, శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,నాయకులు బుగ్గ ఐలయ్య,వరికుప్పల యాదయ్య,వేముల చంద్రయ్య,వరికుప్పల శంకరయ్య,పైళ్ల వీరారెడ్డి,వేముల ఆనంద్,వనం యాదయ్య,వేముల జైలు,కొమ్మిడి సత్రిరెడ్డి, వేముల అమరెందర్,మారబోయిన ముత్యాలు,వడ్డేమని మధు,వడ్లకొండ శంకరయ్య,వడ్డేమని రవి,వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



దళిత హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా సమితి సమావేశం బొద్దుల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా దళిత కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ,,దేశవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం అమలతో పాటు మరియు రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్ ను కేటాయింపు చేయాలని, ప్రైవేటు రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేసి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళితులపై దౌర్జన్యాలు మరియు అంటరానితనాన్ని తక్షణమే నిలిపివేయాలని, భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించాలని,దళితులకు విద్యా హక్కు, భూమి హక్కు మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలి.సాధారణ జనాభాగణతో పాటు సామాజిక,ఆర్థిక కులగణన నిర్వహించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన అంబేద్కర్ అభయ హస్తం ప్రారంభించి దళితుల అభ్యున్నతి కోసం పాటు పడాలని డిమాండ్ చేశారు.అదే విధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ,, రాష్ట్రంలో అనేకమంది దళితుల పైన దాడులు జరుగుతున్నాయని మతోన్మాద శక్తులను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి డీహెచ్పీఎస్ కార్యకర్తపై ఉందని రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో దళిత హక్కుల పోరాట సమితి ని బలోపేతం చేయాలని సమావేశంలోని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్, రాష్ట్ర సమితి సభ్యులు అసాల రమ,జిల్లా నగర నాయకులు ఏర్రల రాజయ్య, శనిగరపు తిరుమల, ఆరెపల్లి మానస్ కుమార్ చంద్రగిరి ఉదయ్, రమేష్, బండారి సదానందం, గంగారపు ప్రసాద్ మరియు శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.అనంతరం డిహెచ్పిఎస్ జిల్లా కన్వినింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కన్వీనర్ గా మద్దెల దినేష్ గోదావరిఖని కో - కన్వీనర్ గా బండారి సదానందం పెద్దపల్లిసభ్యులుగా ఎర్రాల రాజయ్య, ఆరెపల్లి మానస్ కుమార్చంద్రగిరి ఉదయ్, రమేష్, తడికారులును ఎన్నుకున్నారు

# విద్యుత్,సరఫరాలోఅంతరాయం.




ఏడిఈ సయ్యద్ చిన్న మక్బూల్ భాష.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా న్యూస్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

అలంపూర్,సబ్,డివిజన్ విద్యుత్ శాఖ వారి పరిధిలోగల,33/11కె.వి జల్లాపూర్ సబ్–స్టేషన్ లోని 11 కె.వి జల్లాపూర్ లైను క్రింద డామేజ్ అయినాపోల్స్,నుమార్చుట,మరియుఇంటర్మీడియట్,స్తంభాలువేస్తూన్నందువలన సెప్టెంబర్ 21 2024 శనివారం న విద్యుత్,సరఫరాకుఅంతరాయం ఉంటుందని ఏ డి ఈ చిన్న మక్బుల్ భాష, మానవపాడు మండల,ఏఈ సత్తార్ భాష లుతెలియజేశారు. కావున ఉదయం 09:00 నుండి 12.00 గంటల వరకుజల్లాపూర్,బోరవెల్లి, పల్లెపాడు, చందూర్ గ్రామాలకు విద్యుత్, సరఫరాలోఅంతరాయం ఉంటుందనీ, కావున విద్యుత్,వినియోగదారులందరూపైవిషయాన్ని గమనించి విద్యుత్ శాఖఅధికారులకుసహకరించగలరనీవారుపత్రికప్రకటనలోతెలియజేశారు.

ఇట్లు
సయ్యద్ చిన్న మఖ్బుల్,అలంపూర్,
సత్తార్ బాషా ,/ మానపాడు

# వలిగొండ ఎస్సై కి. కెర్చిపల్లి .గణేష్ యూత్ సభ్యులు సన్మానం

వలిగొండ సెప్టెంబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కు కేర్చిపల్లి గణేష్ యూత్ సభ్యులు శు క్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి.సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు చిన్న వెంకటేష్. కోలా అశోక్. కోలా మల్లేష్ గౌడ్. కల్లూరి శ్రీకాంత్. మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు

# శాసన మండలి సభ్యులు నర్సిరెడ్డి ని కలిసిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



భువనగిరి పట్టణ కేంద్రంలో శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టుల సమస్యలను వారి దృష్టికి తీసుకపోవడం జరిగిందని అన్నారు . రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై మీరు దృష్టి పెట్టాలని కోరానని అన్నారు . మీ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని శాసన మండలిలో కూడా మీ కోసం మాట్లాడతానని హామీ ఇచ్చారని తెలిపారు .

# రక్తదానం మహా ప్రాణదానం

నరేంద్ర మోడీ 74వ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా పరిగి మా శారద హాస్పిటల్లో నరేంద్ర మోడీ 74వ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరంలో బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి,జిల్లా యువమోర్చా అధ్యక్షులు చిట్యాల సాయి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,పండ్లు,జ్యూస్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనిల్ కుమార్ రజక మాట్లాడుతూ రక్తదానం ప్రమాద బాధితుల ప్రాణాలు నిలబెడుతుంది కాబట్టి అందరూ మానవత్వంతో రక్తదానం మహాదానంగా భావించి ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో పాలుపంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు,బిజెపి సీనియర్ నాయకులు పందు గౌడ్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, బీజేవైఎం పరిగి మండల అధ్యక్షులు రవి కృష్ణ,బీజేవైఎం పరిగి పట్టణ అధ్యక్షులు సాయి కిరణ్ గుప్తా,అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన



పోత్కపల్లి పద్మ శాలి సంఘం
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని గోపికృష్ణ పద్మ శాలి సంఘం సభ్యులంతా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు గోపికృష్ణ పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ కోసం వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పనులు మంజూరు చేస్తా మని చెప్పడంతో పద్మశాలి సంఘం నాయకులు,సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షుడు దబ్బేట మల్లేశం, గుండ్లపల్లి రాజేందర్,వేముల నరేందర్. అడేపు శ్రీనివాస్, వేముల శేఖర్,మామిడల రవీందర్, ఆడేపు నరేందర్,గుడ్ల సదానందం. పద్మశాలి యువజన సంఘం మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ మరియు పీ ఏ సి ఎస్ ఛైర్మెన్ ఆళ్ళ సుమన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ యాదవ్, సిరిసేటి రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కే హెచ్ ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి

# కుంటుంబానికి ఆర్థిక సహాయం.



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)

ఆత్మకూరు మండల పరిధిలో పల్లెపహాడ్ గ్రామంలో రోజున 10 గంటలకు మాజీ ఉప సర్పంచ్ సుగురి .సోమన్న అనారోగ్య కారణంగా ఆకస్మికంగా మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10,000? రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వయో శ్రేష్ట సమ్మాస్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని అక్టోబర్ 1న వివిధ రంగాల్లో విశేష కృషి, ప్రతిభ చూపిన 60 ఏళ్ల పైబడిన వారు, జిల్లాలోని వయో వృద్ధులకు సేవలు. సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలకు వివిధ కేటగిరిల్లో 'వయో శ్రేష్ట సమ్మాస్' అవార్డుతో కేంద్ర ప్రభుత్వం సత్కరిస్తుంది.కావున పెద్దపల్లి జిల్లాలో అర్హులైన వారు ఈ నెల 25 తేది సాయంత్రం 5:00 లోపు హైదరాబాద్ మలక్ పేట్ లోని నల్గొండ క్రాస్ రోడ్ బస్ స్టాప్ ప్రక్కనున్న దివ్యాంగుల సంక్షేమ భవనం దరఖాస్తులను చేసుకోవాలన్నారు. అప్లికేషన్ ఫారం, పురస్కారాల కేటగిరీల కోసం అర్హత. 2 2 2 %఺఺.఺ంష్.వశ్రీఖఅస్తుఖ.ప్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో చూడాలని జిల్లా మహిళ, పిల్లల, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ సంక్షేమ అధికారి శ్రీ రౌఫ్ ఖాన్ గారు తెలిపారు. ఇతర వివరాలకు 94408 52495 ఫోన్ నెంబర్లో సంప్రదించాలని వారు కోరారు.

# తిమ్మాపురం సిపిఎం గ్రామ శాఖ 6 వ మహాసభ

రెండోసారి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తుమ్మల సత్యనారాయణ రెడ్డిగారు కమ్యూనిస్టులే ఈ దేశానికి దిక్సూచి వేముల బిక్షంసిపిఎం మండల కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)




ఆత్మకూర్ ఎం మండలం తిమ్మాపురం శు క్రవారం రోజునగ్రామ శాఖ 6 వ మహాసభ నిర్వహించడం జరిగింది..ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం గారుహాజరైనారు.దేశ రాజకీయాల గురించి క్లుప్తంగా వివరించారు కమ్యూనిస్టుల యొక్క గొప్పతనం విశిష్టత వారు చేసిన త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని...ప్రస్తుత రాజకీయాలపై అవగాహన కల్పించడం జరిగింది.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని వేముల బిక్షం అన్నారుగ్రామంలోభవిష్యత్తులో పార్టీ , ప్రజా సంఘాల నిర్మాణం కోసం తమ వంతు బాధ్యతగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి గెలిపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రచ్చ గోవర్ధన్ నోములనర్సిరెడ్డి పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన. ఎమ్మెల్సీ కోటిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంగుర్రంపోడు మండలంగుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన.యువ నాయకులు తేలుకుంట్ల చాణిక్య తండ్రి తేలుకుంట్ల జగన్ మరియు గుర్రంపోడు మండలం,కొప్పోలు గ్రామానికి చెందిన ఐతగొని కృష్ణ గౌడ్ తండ్రి రామచంద్రం ఇటీవల అనారోగ్యంతో మరణించటం జరిగింది.ఈరోజు వీరి నివాసాలలో కుటుంబాలను పరామర్శించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ గారితో పాటుబి.ఆర్.యస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి,పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,గుర్రంపోడు మండల బి.ఆర్.యస్ నాయకులు సైదిరెడ్డి,కోటిరెడ్డి,యాదయ్య, ఇస్మాయిల్,అవుల కుమార్,కన్నేబోయిన అంజయ్య,కోట్ల శ్రీను, బోమ్ము శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ తో పీఎం విశ్వకర్మ యోజన మెదటి వార్షికోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

నరేంద్ర మోడీ లైవ్ ఈవెంట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా వాసులు పాల్గొంటున్నమని పెద్దపల్లి జిల్లా ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ పల్లికొండ నరేష్ తెలిపారు.మన పెద్దపల్లి జిల్లాలో పీఎం విశ్వకర్మ యోజన లో భాగమైన డటప్రో ట్రైనింగ్ సెంటర్ ని వర్చ్యువల్ కాన్ఫరెన్స్ మీటింగ్ కి ఎంపిక చేయడం జరిగినది, ట్రైనింగ్ సెంటర్లో ట్రైనింగ్ పొందిన 550 అభ్యర్థులతో మోడీ వర్చ్యువల్ కాన్ఫరెన్స్ లో పెద్దపల్లి ట్రైనింగ్ సెంటర్ అభ్యర్థులు పాల్గొనడం జరిగినది ఇట్టి కాన్ఫరెన్స్ ద్వారా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వారికి మోడీ యోజయ యొక్క ప్రయోజనాలు వివరించడం జరిగినది అర్హత పొందిన వారికి ఒక లక్ష రూపాయల చెక్కును కాన్ఫరెన్స్ లో మోడి చెక్కులను అందజేయడం జరిగినది. కాన్ఫరెన్స్ లో పాల్గొన్నందుకు పెద్దపల్లి జిల్లా అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు, కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసిన అభ్యర్థులకు ట్రైనింగ్ సెంటర్ తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నట్టు ట్రైనింగ్ సెంటర్ మేనేజ్మెంట్ తెలిపారు.




# ప్రజ్వల్ ఆధ్వర్యంలో రైతుల క్షేత్ర దినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి :
శాయంపేట 20/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని రాజుపల్లి గ్రామంలో %ఎడవీ ఢ దీజ×% ప్రాజెక్టులో భాగంగా రాజుపల్లిలో ప్రజ్వల్ %ఖీూజా% శాయంపేట వారి ఆధ్వర్యంలో ఎల్జి 51,52 రైతులకి 56 నుంచి రైతులతో సమావేశం క్షేత్ర దినోత్సవం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఈ ఫీల్డ్ డే లో %ఎడవీ% మరియు %దీజ×% ప్రాజెక్టులో భాగంగా రైతులకు ప్రాజెక్ట్ గురుంచి సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ తెలియజేస్తూ అలాగే రైతులు భూసార అభివృద్ధి నీటి సంరక్షణ వాతావరణ పరిరక్షణ సహజీవాసాలను సంరక్షించే విధంగా కృషి చేయాలని దీంతోపాటు సామాజిక అంశాలను ముఖ్యంగా బాల కార్మిక నిర్మూలన కార్యక్రమాలు అమలు చేస్తూ మంచి పత్తిని ఉత్పత్తి చేసే విధంగా కృషి చేయాలని రైతులు సాంప్రదాయ జీవ భౌతిక యాంత్రిక రసాయన పద్ధతిలో పత్తి పంటను పండించి ప్రపంచ మార్కెట్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మంచి దిగుబడి సాధించాలని రైతులకు వివరించడం జరిగింది అలాగే మన బీసీఐ పత్తికి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు వస్తుంది అని తద్వారా రాబోయే కాలంలో మంచి పత్తిని ఉత్పత్తి చేసే రైతులకు గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు గజ్జల.రాజు మల్సాని లక్ష్మణరావు తిరుపతిరావు చింత నిప్పుల రమేష్ 21 డైరెక్టర్ గడ్డం రమేష్ మనసాని మాధవరావు క్షేత్ర సిబ్బంది దొడ్డిపాక రవిచందర్ పోతు.సునీల్ తరాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# మాల ఉపకులాల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయాలి

ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా కేంద్రంలో శుక్రవారం.వర్గీకరణ కమిటీ ఏర్పాటు ను అడ్డుకోలేని మాల ఉపకులాల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయాలని



ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్. సుప్రీం కోర్ట్ న్యాయవాది

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. నేడు సమితి తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్, ఆల్ ఇండియా ఎస్ సి ఎస్ టి అడ్వాకెట్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం తో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి హక్కులను ధ్వంసం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ. క్రిమిలేయర్ కమిటీ ని ఏర్పాటు చేయడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్ర%శీ% లో మాల. ఉపకులాల ప్రజలు వేసిన ఓట్ల తోనే కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని... కానీ ఈ కులాల ఆత్మగౌరవం ను దెబ్బదీసి, రేవంత్ రెడ్డి ద్రోహం చేసారని ఆరోపణలు చేసారు.ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క. అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ మ్మెల్యే లు వివేక్ వెంకట స్వామి. వినోద్.తదితరులు మ్మెల్యే. మంత్రులు ఉన్నప్పటికీ.. వర్గీకరణ కమిటీని ఏర్పాటు కాకుండా అడ్డుకోలేకపోయారని.. సీఎం రేవంత్ రెడ్డి కి పాలేరు తనం చేయడం సిగ్గు చేటన్నారు. నరేంద్ర మోడీ. రేవంత్ రెడ్డి సర్కార్ లు వర్గీకరణ కు అనుకూలంగా ఉన్నారని. రాజ్యాంగం హక్కుల రక్షణ కోసం బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ పోరాట మార్గంలో ఈ దోపిడీ మనువాద పాలకులు పైన తిరుగుబాటు చేయాలని దళిత సమాజానికి పిలుపు ఇచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ను రద్దు చేయాలని.. బీజేపీ కేంద్రం సుప్రీం కోర్ట్ లో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ని డిమాండ్ చేశారు. వర్గీకరణ. క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని. పిలుపు ఇచ్చారు.దళితుల భవిష్యత్ కోసం పోరాటం చేయకపోతే సామాజిక బానిసత్వం తప్పదన్నారు. వర్గీకరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా ఉన్న మంత్రులు కమిటీ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 30 న ఛలో హైదరాబాద్ సచివాలయం ముట్టడి కార్యక్రమంనకు ఎస్సీ. ఎస్టీ జాతులు పెద్ద ఎత్తున తరలి రావాలని నాయకులు పిలుపు ఇచ్చారు. ఈ మీడియం సమావేశం లో దళిత బహుజన పార్టీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ చిప్పరి కరుణాకర్. పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్నిచ్చికోల రామ్ చందర్.పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి పిట్ల ఈశ్వర్. వంచిత్ బహుజన్ అఘాడి పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి మేశినేని చంద్రయ్య మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ల రమేష్. రాష్ట్ర ఉపాధ్యక్షులు నీరాటి శంకర్. మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, లింగాల జలపతి. తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి చైర్స్ (చిన్న కుర్చీలు) వితరణ



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకి మోత్కులగూడెం గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కుర్చీల వితరణ కార్యక్రమం చేపట్టారు మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు 82% పోలింగ్ శాతం వచ్చిన వారికి నగదు పారితోషకం ఇస్తానని చెప్పిన మాట ప్రకారం నిన్న ఇవ్వడం జరిగింది, అట్టి రూపాయలని శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారి విద్యార్థుల కోసం కుర్చీలు కొని పాఠశాలకు ఇవ్వడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో పోలింగ్ అధ్యక్షులు ఆకుల కిషన్, రావుల మైపాల్, పొనగంటి రవికుమార్ లు కలిసి అందించారు వారిని పాఠశాల కమిటీ బృందం ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, శ్రీలం శ్రీనివాస్, బచ్చు శివకుమార్ , ఆకుల పోచయ్య, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్, గుండా ప్రవీణ్ మరియు ప్రధాన ఆచార్యులు గుడికందుల సుదర్శన్ వారిని ఘనంగా సన్మానించారు.

# పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సన్నద్ధం కావాలి.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి వరి పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల 6 వేల పైగా మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, వీటి కొనుగోలుకు 311 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్ లో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2320 , సాధారణ రకం ధాన్యానికి 2300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు , టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వత్తులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కోనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి.రంగా కిరణ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మండలం లో బూత్ స్థాయి లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అన్నారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ మండల కన్వీనర్ నల్లూరి ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా రంగా కిరణ్ పాల్గొని మాట్లాడారు. ప్రపంచం లోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బూతు స్థాయి లో అత్యధిక సభ్యత్వాలు నమో దు చేసి మరోసారి మన రికార్డ్ మనమే అధిగమించాలని, ఇది మనందరిపై భాధ్యత ఉందని అన్నారు. అనంతరం సభ్యత్వం చేసే విధానం పై సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పోనిశెట్టి వెనకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా రావు, అసెంబ్లీ కన్వీనర్ త్రినాధ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్,జిల్లా కార్యదర్శి బిజ్జం శ్రీనివాస్ రెడ్డి,

మండల కో కన్వీనర్లు ఎడవల్లి శేషగిరి రావు,నూపా రమేష్, గుమ్మల వేణు, అలెం సమ్మయ్య, చుక్క శివ, పినపాక మండల అధ్యక్షులు శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశువులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదలగు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమార్, డిపిఎం, ఏపిఎం లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ మరియు ప్రెస్ వాళ్ళము అని బెదిరిస్తున్న వ్యక్తుల అరెస్ట్

మంగపేట //ప్రజా గొంతుక // సెప్టెంబర్ (20) : శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో వాజేడు మండలం జగన్నాధపురం గ్రామం లో అటుగా వస్తున్న వాహనాలను అపి ఎటురునాగారం మరియు మంగపేట గ్రామాలకు చెందిన పళ్ళ రాంబాబు, పల్నాటి సతీష్, వద్ది కార్తీక్, మల్లెల కమలాకర్, వావిలాల జనార్ధన్ మరియు తాడూరు మధుకర్ అను వ్యక్తులు, మేము పోలీస్, ప్రెస్ రిపోర్టర్లము అని, అందులో వద్ది కార్తీక్ అనే వ్యక్తి తన చేతిలో స్టీలు రాడు పట్టుకుని అతను పోలీస్ కానిస్టేబుల్ అని, అయ్యవారి పేట నుండి ఎటురునాగరం వెళ్తున్న %ఖజవీ% వ్యానును %ూ్రా28ుజ%4224 ఆపి, %వీస%. సద్దాం హుస్సేన్ %తీ/శీ% ఏటూరునాగారం అను వ్యక్తిని, 20వేల రూపాయలు ఇవ్వాలని లేకుంటే స్టీల్ రాడు తో చంపుతామని బెదిరించినారు. అలాగే ఇవ్వకపోతే పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి కేసు పెడతాము అని బెదిరిస్తు%శీ%డగా, అతను దిగి చూడగా, వాళ్ళందరూ ఏటూరునాగారం మరియు మంగపేట అని గమనించి అటుగా వస్తున్న లారీలను చూసి, అతను అరవగా వాళ్ళందరూ అక్కడినుండి వారి వాహనాలలో పారిపోయినారు. %వీస%. సద్దాం హుస్సేన్ పిర్యాదు మేరకు వాజేడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు కృషి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తరగతుల వారీగా సామర్థ్యం పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు.రామగుండం ఆర్జి 1 ప్రాంతంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, ఎన్టిపిసి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.సింగరేణి ఆర్జి 1 ప్రాంతంలోని ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగం, క్యాజువాలిటీ, జనరల్ వార్డును పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్టిపిసి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న గణిత కాంప్లెక్స్ ట్రైనింగ్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఉపాధ్యాయులు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ద్వారా పొందుతున్న సమాచారాన్ని వినియోగించుకొని విద్యార్థుల సామర్థ్యాలను పెంచడానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు కృషి చేయాలని, బేస్ లైన్ పరీక్షలో వచ్చిన ఫలితాలను దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులను గ్రూపుల వారీగా విభజించి, విద్యార్థులకు తరగతికి సంబంధించిన నైపుణ్యాలు పెంచుతూ కనీసం 80 శాతం లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు చదవడం రాయడం అర్దం చేసుకోవడం, అర్థం చేసుకున్నది వివరించి చెప్పడం తప్పనిసరిగా రావాలని, దానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం రామగుండం మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అభివృద్ధి పనులు పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏసీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదు

బిఆర్ఎస్ జిల్లా నాయకులు అరకిల ప్రసాద్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 20/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని సెంటర్ కూడలిలో బిఆర్ఎస్ నాయకులు అరికెళ్ల ప్రసాద్ మాట్లాడుతూ ప్రగతి సింగారంలో జరిగిన గణేష్ నిమజ్జనం గొడవను రాజకీయం చేసింది కాంగ్రెస్ నాయకులు అని అధికారం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకుంటే మంచిదని ఎద్దే వేశారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గానికి కానీ శాయంపేట మండలానికి చేసింది ఏమీ లేదని మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన గండ్ర సత్యనారాయణ రావు కనీసం శాయంపేట మండలానికి బస్సు సౌకర్యం కల్పించ లేదని తెలియజేశారు ఎద్దేవా చేశారు హనుమకొండ నుండి శాయంపేటకు వచ్చే బస్సులు కూడా రాకపోగా కాలేజీకి వెళ్లవలసిన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కనీసం బస్సు సౌకర్యం కల్పించని మీరు మీ కార్యకర్తలు భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించే స్థాయి మీకు లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగగా రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతే భయపడేది లేదని అధికారం ఉంది కదా అని మా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకుంటే మంచిదని అన్నారు కార్యక్రమంలో పరకాల వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మండల నాయకులు మారేపల్లి మోహన్ మారేపెల్లి కరణ్ బాబు, అరికెళ్లవెంకట్, నామతా బాజీ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## కుల్కచర్ల డివైండర్ సీసీ రోడ్డుకు మోక్షం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చెరువతో తిరిగి ప్రారంభమైన డివైడర్ సీసీ రోడ్డు

డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు భరత్‌కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబిఎస్ఆంజనేయులు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో దాదాపు 2 సంవత్సరాల క్రితం ప్రారంభమైన డివైండర్ సీసీ రోడ్డు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన కాంట్రాక్టర్ వదిలివేశారు.అప్పుడు ప్రయాణంలో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు పడడం జరిగింది.నిన్న గాక మొన్న మండల అధికారుల రివ్వు మీటింగులో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అధికారులకు వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ గోపాల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ ఆనందం,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేషం,మాజీ డైరెక్టర్ కామన్నపల్లి వెంకటయ్య,పార్టీ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి,పిరంపల్లి రమేష్,నరసింహులు,సోషల్ మీడియా మోత్కూర్ వెంకటేష్, కృష్ణయ్య, కొడుదుటి భాను, అమృతయ,రాము,మొగులయ్య,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజేపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



బిజేపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలో జనగామ రూరల్ పార్టీ అధ్వర్యంలో జిల్లా పార్టీ ఆదేశాల మేరకు వడ్లకొండ గ్రామంలోని ఎస్.ఆర్ గార్డెన్స్ లో మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ప్రతి బూత్ లో 200 పార్టీ సభ్యత్వాలు చేసి బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త మరింత కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్,జిల్లా కార్యదర్శి సరికొండ భాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు నామాల మహేందర్,మారపాక అనిల్,బండ శ్రీనివాస్,మండల సభ్యత్వ నమోదు ప్రముఖ్ ఈర్ల నవీన్,మండల ఉపాధ్యక్షులు నిమ్మల మధు,వజ్జ రవి,జిల్లా యువమోర్చ అధ్యక్షులు జెఆర్.వి.ఎన్ రెడ్డి,జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షులు బానోత్ రాంకోటి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దడిగే రవి,మండల కార్యదర్శులు కేశవపట్నం కిరణ్,మాలోత్ రాజు,బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లబోయిన రాజేష్,మేకల నటరాజ్,మండల గిరిజన మోర్చ అధ్యక్షులు కొర్ర రాజు మండల దళిత మోర్చ అధ్యక్షులు చందు,బూత్ అధ్యక్షులు సిద్దులు,వెంకటేష్,మల్లికార్జున్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా రెడ్డి జన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శివాజీ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా రెడ్డి జన సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శిగా రామాజీపేటకు చెందిన అయిలేని ప్రియాంక కృష్ణారెడ్డిని , కార్యవర్గ సభ్యులు ఎడమల రామ్ రెడ్డి వార్లను శివాజీ రెడ్డి సంఘం రామాజీపేట అధ్యక్షులు అయిలేని గంగారెడ్డి ప్రధాన కార్యదర్శి బేతి ఆనంద్ రెడ్డి ఉపాధ్యక్షులు ఇద్దం గంగారెడ్డి సంఘ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రెడ్డిలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని,సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అధ్యక్షులు గంగారెడ్డి అన్నారు.

## బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు హరీష్ కుమారుని అన్నప్రాసన

ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:




మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు వడగం హరీష్- రేణుక ల కుమారుడి యొక్క అన్న ప్రాసన కార్యక్రమం ను మండలంలోని మాణిక్యాపురం అంగన్వాడి స్కూల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వడగం మంజుల మరియు ఆశ వర్కర్ మమత అంగన్వాడి ఆయమ్మ మరి కుక్కల లక్ష్మి మరియు చిన్నపిల్లలు,వారి యొక్క తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా హరీష్ మరియు రేణుక అన్న ప్రసన్న సందర్భంగా చిన్న పిల్లలకి మరియు అక్కడికి వచ్చిన పిల్లల యొక్క తల్లులకి ఫ్రూట్స్ మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమం అంగన్వాడిలో చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని హరీష్ మాట్లాడడం జరిగింది.దీనికి సహకరించిన అంగన్వాడీ టీచర్ కి మరియు అక్కడ వచ్చిన తల్లులకి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## జష్నే-మిలాద్-ఉన్-నబీ ఐక్యత సందేశ ఊరేగింపు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లా మిలాద్ సోషల్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో జష్నే-మిలాద్-ఉన్-నబీ పండుగను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు,యువకులు రంగురంగుల దుస్తులు ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు.ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా సౌభ్రాతృత్వ సందేశాన్ని తెలియజేస్తూ శుక్రవారం ప్రార్థనల అనంతరం రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్,చౌక్ వరకు ఊరేగింపు నిర్వహించారు.రంగురంగుల దుస్తులు ధరించి,పెద్దలు మరియు యువకులు,ముఖ్యంగా చిన్న పిల్లలు తమ చేతుల్లో ఇస్లామిక్ జెండాలను పట్టుకుని ఊరేగింపుకు మరింత అందాన్ని తెచ్చారు.పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో జనగాం ముస్లిం పెద్దలు, యువకులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# రోడ్లను ఆక్రమించిన దుకాణదారులపై చర్యలు తీసుకోవాలి



ఆదివాసి సంఘం నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని ప్రధాన కూడలిలో ఫుట్ పాతులను రోడ్లను ఆక్రమించిన దుకాణదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రధాన కూడలిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులు వారి వ్యాపార సామాగ్రిని, వ్యాపారాన్ని రోడ్ల వరకు కొనసాగించడం వల్ల వాహనాలు నిలుపుదల చేయడానికి పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహనాలను రోడ్లమీద నిలుపుదల చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాదచారులు ప్రధాన రహదారిపై నడవాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విధంగా రోడ్లపై వాహనాలు నిలుపుదల చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున, మండల అధికారులు వీటిని పరిశీలించి రహదారిని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న పలు దుకాణాదారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘం నాయకులు సోందే మల్లు దొర డిమాండ్ చేశారు.

## అక్టోబర్ రెండో వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు. జిల్లా కలెక్టర్. ఆశీష్.



ప్రజా గొంతుక ప్రతినిధి కామారెడ్డి (కరుణాకర్ )సెప్టెంబర్. 20.24.

కామారెడ్డి జిల్లాలో 351 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐకెపి ఆధ్వర్యంలో 23, సహకార సంఘాల ఆధ్వర్యంలో 328 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వానకాలం అక్టోబర్ రెండో వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చెప్పారు. ముందస్తుగా అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని పేర్కొన్నారు. జిల్లాలో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ.2203, సాధారణ కామన్ గ్రేడ్ కు క్వింటాల్ కు ధర రూ.2183 చెల్లించనున్నట్లు తెలిపారు. గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, టార్పాలినులు సిద్ధం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీటి వసతి, టెంటు, విద్యుత్తు సౌకర్యం కల్పించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఆర్డి ఓ సురేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు, సివిల్ సప్లై మేనేజర్ రాజేందర్, సహాయ సివిల్ సప్లై అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డి సి ఓ రామ్మోహన్, ఎల్డిఎం రవికాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, అధికారులు పాల్గొన్నారు.

## ముష్టిపల్లి భారతమ్మ మృతి బాధాకరం

నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:



డిండి మండలం టి. గౌరారం గ్రామానికి చెందిన ముష్టిపల్లి భారతమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం భారతమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం భారతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు,వెంగల్ రావు,వాడిత్య బాలు తదితరులు ఉన్నారు.

# దమ్మపేట మండలంలో ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలు





పాల్గొన్న ఎమ్మెల్యే జారె
ప్రజా గొంతుక సెప్టెంబర్ 20 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం లో

పార్కలగండి ఆశ్రమపాఠశాల లో దమ్మపేట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ గేమ్స్ మరియు స్పోర్ట్స్ మీట్ లో దమ్మపేట మండలం లో ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థులకు జరుగుతున్న ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని క్రీడాకారుల పరిచయ కార్యక్రమం పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది.అనంతరం పిల్లలతో కలిసి సరదాగా కబడ్డీ ఆడారు అనంతరం క్రీడలను ఉద్దేశించి ప్రసంగించి ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన జట్లకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు,పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన గౌడ సంఘం...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామ గౌడ సంఘం సభ్యులంతా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కు గౌడ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు.గౌడ్ సంఘం కమ్యూనిటీ హాల్,ఆర్ ఎన్ బి రోడ్డు నుండి రేణుకా ఎల్లమ్మ దేవాలయం వరకు సీసీ రోడ్డు కోసం వినతి పత్రం వస్తుంది.సానుకూలంగా స్పందించినఎమ్మెల్యే త్వరలోనే పనులు చేస్తామన్నారు. మని చెప్పడంతో గౌడ సంఘం నాయకులు,సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సిరిసేటి శ్రీనివాస్ గౌడ్,కమిటీ సభ్యులు మాచర్ల రమేష్,నల్లగోని వెంకటేష్ గౌడ్,సిరిసేటి సదానందం,సింగిల్ విండో ఛార్మెన్ ఆళ్ళ సుమన్ రెడ్డి మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చట్టం మాత్రమే కాదు ప్రతీ పౌరుడి హక్కు

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి ప్రజా గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్:



ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా వహించాలి అని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం అని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి అన్నారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి మరియు పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు,జరిమానాలను విధించే విదంగా పొందుపరచడం జరిగింది.అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి.వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు ు-శ్రీ ఏబీఎన్ రెడ్డి



(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్:20 :ప్రతినిధి: షేక్ షాకీర్:నల్లగొండ

నల్గొండ జిల్లా నల్లగొండ నియోజకవర్గంనల్గొండ పట్టణంలోని ఎస్ పి టి మార్కెట్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు ఏబీఎన్ రెడ్డి ,మరియుబిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ములుగు జిల్లా అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 20: ములుగు జిల్లా అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించా లని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ములుగు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు , భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు.భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ములుగు జిల్లాలో వెంకటాపురం మండలంలోని నంది పహాడ్ గుత్తి కోయ హాబిటేషన్ ను సందర్శించి, గిరిజనుల జీవన శైలి విధానాన్ని గూర్చి వారిని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ అండ్ హెల్త్ అంశంలో గిరిజనులకు ఎలాంటి మౌలిక సదుపాయాలు అవసరమ వుతాయో అనే అంశాలపై చర్చించారు. అనంతరం భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధుల తో కలెక్టర్ తన చాంబర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెడికల్ అండ్ హెల్త్ విషయంలో గుత్తి కోయ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రతి పాదనలను త్వరలోనే పంపిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శివంపేట బిఆర్ఎస్ నాయకులు.



ఇంచార్జ్ రాజిరెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నవీన్ గుప్త ఆధ్వర్యంలో, శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 20 :

మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటకు చెందిన బిఆర్ఎస్ క్రియాశీలక కార్యకర్తలు పెయింటర్స్ అసోసియేషన్ 15 సభ్యులను నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీలో చేరిన వారు పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, శేఖర్,హనుమంతు, నరేష్,నిఖిల్,యాదగిరి, వెంకటేష్, కరీం, నితిన్, ముద్దగళ్ళ రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ రవీందర్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్, వారాల గణేష్,ప్రభు లింగం గౌడ్, షేక్ అలీ, రాజు, శీను, శోభన్ గౌడ్, మల్లేష్ యాదవ్,నాగభూషణం, పెద్ద కోళ్ల విక్రం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘన ద్రవ్య వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం.



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 20:**

మెదక్ జిల్లా.శివ్వంపేట మండలంలో ఐటీసీ మిషన్ సునైహ్ కల్ మరియు వాష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం.ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ పై మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో శుక్రవారం రోజున ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని మీటింగ్ హాల్‌లో అవగాహన కార్యక్రమం జరిగింది. వాష్ %అస్త్రశీ%సహకారంతో ఐటీసీ మిషన్ సునైహ్ కల్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమం, స్థానిక పంచాయత్ సెక్రటరీలు మరియు మల్టీ-పర్పస్ వర్కర్స్ (%వీూఔ%)కి అవగాహన కల్పించడం మరియు అవగాహన కల్పించడం. లి సమర్థవంతమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతుల ప్రాముఖ్యత గురించి. గ్రామీణ వర్గాలలో పరిశుభ్రత, పారిశుధ్యం మరియు స్థిరమైన వ్యర్థాలను పారవేసే విధానాలను పెంపొందించే విస్తృత ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం రూపొందించబడింది.కార్యక్రమం యొక్క లక్ష్యాలు:సమాజ ఆరోగ్యాన్ని కాపాడటంలో మరియు పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రాముఖ్యత గురించి కీలకమైన వాటాదారులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం. ముఖ్యంగా, పంచాయతీ కార్యదర్శులు మరియు %వీూఔ%లను అట్టడుగు స్థాయిలో స్థిరమైన వ్యర్థాల నిర్వహణ వ్యూహాలను అమలు చేయడానికి అవసరమైన జ్ఞానంతో సన్నద్ధం చేయడానికి చొరవ ప్రయత్నించింది. మండలంలోని గ్రామాలు వ్యర్థాలను వ్యవస్థీకృతంగా, సమర్థవంతంగా నిర్వహించగలవని, తద్వారా మొత్తం ప్రజారోగ్య ఫలితాలను మెరుగుపరచడం మరియు పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడం అంతిమ లక్ష్యం. కార్యక్రమం సందర్భంగా చర్చించిన అంశాలు:ఈ ఈవెంట్‌లో వాష్ ఇన్‌స్టిట్యూట్ నుండి బృందం తయారు చేసిన వివరణాత్మక మరియు సమగ్ర పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ని ప్రదర్శించారు. ప్రెజెంటేషన్ వ్యర్థ పదార్థాల నిర్వహణకు కీలకమైన పలు కీలకాంశాలను స్పృశించింది, వాటితో సహా 1.ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణ పద్ధతులు ప్రదర్శనలో పాల్గొనేవారికి ఘన మరియు ద్రవ వ్యర్థాలను నిర్వహించడానికి సమర్థవంతమైన వ్యూహాలను పరిచయం చేసింది. పర్యావరణ క్షీణతను నిరోధించే విధంగా వ్యర్థాలను శుద్ధి చేసి పారవేసేందుకు గ్రామ స్థాయిలో ఈ పద్ధతులను అమలు చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.2. టాయిలెట్లు మరియు సోక్ పిట్‌ల సరైన వినియోగం పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు పారిశుద్ధ్య స్థాయిలను పెంచడానికి టాయిలెట్లు మరియు సోక్ పిట్స్ యొక్క సరైన ఉపయోగం మరియు నిర్వహణ గురించి పాల్గొనేవారికి తెలియజేయబడింది.3. వ్యర్థాల విభజన ఈ కార్యక్రమం గృహ స్థాయిలో వ్యర్థాలను సరైన మూలాల విభజన అవసరాన్ని హైలైట్ చేసింది. ఇందులో తడి మరియు పొడి వ్యర్థాలు వేరుచేయడం, తడి వ్యర్థాలు కంపోస్టబుల్ మరియు పొడి వ్యర్థాలు రీసైక్లింగ్ లేదా అమ్మకానికి అర్హత కలిగి ఉంటాయి. సమర్థవంతమైన వ్యర్థాల విభజన అనేది విజయవంతమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థకు మూలస్తంభాలలో ఒకటి, ఎందుకంటే ఇది సులభంగా పారవేయడం మరియు రీసైక్లింగ్‌ని అనుమతిస్తుంది.4.హోమ్ కంపోస్టింగ్ పాల్గొనేవారు ఇంటి కంపోస్టింగ్ ని గృహాల మధ్య, ముఖ్యంగా తడి సేంద్రియ వ్యర్థాల నిర్వహణ కోసం ప్రోత్సహించాలని ప్రోత్సహించారు. ఈ అభ్యాసం స్థానిక వ్యర్థాలను పారవేసే వ్యవస్థలపై భారాన్ని తగ్గించడమే కాకుండా వ్యవసాయంలో ఉపయోగం కోసం పోషకాలు అధికంగా ఉండే ఎరువును ఉత్పత్తి చేస్తుంది.5.గ్రే వాటర్ రీసైక్లింగ్ ప్రెజెంటేషన్‌లోని ముఖ్యమైన భాగం గ్రే వాటర్ రీసైక్లింగ్ పై దృష్టి సారించింది, ఇక్కడ గృహాలలో ఉత్పత్తి చేయబడిన సుమారు 60% గ్రే వాటర్ వివిధ ప్రయోజనాల కోసం రీసైకిల్ చేయబడుతుందని వెల్లడైంది.నీటి వినియోగం తగ్గింపు వ్యూహాలు, బూడిద నీటి ఉత్పత్తిని ఎలా తగ్గించాలనే దానిపై సిఫార్సులతో చర్చించబడ్డాయి. శుద్ధి చేసిన బూడిద నీరు, త్రాగడానికి కానప్పటికీ,నీటిపారుదల వాహనాన్ని శుభ్రపరచడం మరియు పారిశ్రామిక అనువర్తనాలు కోసం తిరిగి ఉపయోగించవచ్చని వివరించబడింది.6.నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాల రీఛార్జింగ్.ద్రవ వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ ద్వారా భూగర్భ జలాల స్థాయిలను పెంపొందించే పద్ధతులను కూడా కార్యక్రమంలో చర్చించారు. సరైన మరుగుదొడ్ల నిర్వహణ మరియు రెండు గుంటల మరుగుదోళ్లు నిర్మాణం యొక్క ప్రాముఖ్యత గురించి కూడా వివరించబడింది.7. %వీజూుష%ల పాత్రలు మరియు బాధ్యతలు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (ఎస్‌డబ్ల్యుఎం) వ్యవస్థను తమ గ్రామాలలో సక్రమంగా అమలు చేసేలా చూసుకోవడంలో మల్టీ-పర్పస్ వర్కర్స్ (ఎంపిడబ్ల్యులు) బాధ్యతలను వివరించడం జరిగింది. ఇందులో వ్యర్థాల సేకరణని పర్యవేక్షించడం, ద్వితీయ విభజన నిర్వహించడం మరియు పొడి వ్యర్థాలను రీసైక్లింగ్ కేంద్రాలకు విక్రయించడాన్ని సులభతరం చేయడం వంటివి ఉంటాయి.ముఖ్య వక్తలు మరియు వారి వ్యాఖ్యలు:1. మండల్ పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ), శ్రీ. నాగేశ్వర్ రావు తన చిరునామాలో, జిల్లాలో ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడంలో కార్యక్రమం యొక్క ఆచరణాత్మక ప్రయోజనాలను నాగేశ్వర్ రావు హైలైట్ చేశారు. పంచాయతీ కార్యదర్శులు మరియు పారిశుద్ధ్య కార్మికులు గ్రామ మరియు గృహ స్థాయిలలో ఈ పద్ధతుల గురించి అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన నొక్కి చెప్పారు. అక్రమ వ్యర్థాలను పారవేయడం వల్ల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి ఈ వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను ప్రతి ఇంటివారు అవలంబించేలా చూసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వ్యాఖ్యలు నొక్కిచెప్పాయి 2. మండల పంచాయతీ అధికారి (ఎంపీవో ), శ్రీ తిరుపతి రెడ్డి. శ్రీతిరుపతి రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు మరియు వ్యర్థాలను, ప్రత్యేకించి గృహాలలో సరైన విభజన యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. ఎంపిడబ్ల్యు కార్మికులు మరియు పంచాయత్ కార్యదర్శులు వ్యర్థాల నిర్వహణ ప్రక్రియలు వారి సంబంధిత అధికార పరిధిలో సమర్థవంతంగా నిర్వహించబడేలా చురుకైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కీలకమైన అంశంపై స్థానిక అధికారులకు శిక్షణ ఇవ్వడంలో మరియు అవగాహన కల్పించడంలో తమ నిరంతర మద్దతు కోసం ఐటీసీ మిషన్ సునైహ్ కల్ మరియు వాష్ ఎన్జీవో కి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్ రావు,ఎంపీవో తిరుపతి రెడ్డి,ఐటీసీ మిషన్ సునైహ్ కల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సాగర్, ఈజీఎస్ ఏపీవో శ్రీ అనిల్ కుమార్ సహా పలు స్థానిక అధికారులు చురుకుగా పాల్గొన్నారు.వాష్ ఎన్జీవో ప్రాజెక్ట్ ఆఫీసర్ జి. విజయ్, బిసిఎం ఏపీవో సునీల్,మెదక్ ఏపీవో జిరాజేందర్, మరియు వాష్ ఇన్‌స్టిట్యూట్ బృందంలోని పలువురు సభ్యులు. అదనంగా, వివిధ గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు ఎంపీ డబ్ల్యూ , మరియు స్థానిక సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఇది బాగా హాజరైన మరియు అత్యంత ఉత్పాదకమైన సెషన్‌గా మారింది.ముగింపులో, ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణపై చర్చల్లో పాల్గొనేందుకు స్థానిక వాటాదారులకు అవగాహన కార్యక్రమం కీలక వేదికను అందించింది. ఇది గ్రామ స్థాయిలో స్థిరమైన పద్ధతులను అవలంబించడంలో తక్షణ చర్య యొక్క అవసరాన్ని నొక్కి చెప్పింది మరియు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సాధించడంలో ప్రతి వ్యక్తి పోషించగల పాత్రను హైలైట్ చేసింది.ఐటీసీ మిషన్ సునైహ్ కల్ మరియు వాష్ ఎన్జీవో మధ్య సహకారం వినూత్నమైన మరియు కమ్యూనిటీ నడిచే వ్యర్థ పదార్థాల నిర్వహణ పరిష్కారాల ద్వారా ప్రజారోగ్యం మరియు పారిశుధ్యాన్ని పెంపొందించడంలో దాని నిరంతర ప్రయత్నాలకు ప్రశంసలు అందుకుంది.

## కామెడీ విలన్ ఫిష్ వెంకటేష్ ను పరామర్శించిన ఎల్లూరిపాండు గౌడ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పలు సినిమాలలో కామెడీ విలన్ గా పాత్రలు పోషించి ప్రేక్షకులను అలరించిన ఫిష్ వెంకటేశ్ అనారోగ్యంగా ఉండడంతో సూర్యాపేటకు చెందిన దుమారం సినిమా ప్రొడ్యూసర్, విలన్ పాత్ర ధారి ఎల్లూరి పాండు గౌడ్ హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో పరామర్శించారు. ఫిష్ వెంకటేష్ కు రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం ఆసుపత్రిలో ఫిష్ వెంకటేష్ ను కలిసి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో చిత్రాల్లో నటించి తనదైన శైలిలో ప్రేక్షకులను అలరించిన ఫిష్ వెంకటేష్ అనారోగ్యంతో ఉండడంతో ఆసుపత్రిలో పరామర్శించినట్లు తెలిపారు. త్వరగా కోలుకొని మళ్లీ సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. పలువురు సినీ నటులు సైతం ఫిష్ వెంకటేష్ కు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

## ఏజెన్సీ గ్రామాలకు బొగ్గుల వాగుతో తప్పని కష్టాలు.

సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎండి గఫూర్ పాషా, గుండెబోయిన రవిగౌడ్.
ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 20 : ములుగు మండలం, సర్వాపురం గ్రామం నుండి, అంకన్న గూడెం గ్రామాల మధ్యలో ఉన్నటువంటి బొగ్గుల వాగు మీద నిర్మించిన బ్రిడ్జిని, వర్షాలకు దంసమైన రోడ్డును, రైతుల పంట పొలాలను సిపిఎం పార్టీ నాయకులు ఎండి గఫూర్ పాషా, గుండెబోయిన రవి గౌడ్, పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి గఫూర్ పాషా మాట్లాడుతూ, సర్వాపురం, అంకన్నగూడెం రెండు గ్రామాల మధ్య ప్రవహిస్తున్నటు వంటి బొగ్గుల వాగు మీద ప్రజల రాకపోకల కోసం నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం సరైన విధంగా జరగలేదని, బ్రిడ్జి రహదారికి లో లెవల్ లో నిర్మించడం వల్ల, బొగ్గుల వాగు చాలా ప్రాంతం అడవిలో ప్రవహిస్తూ లక్నవరం చెరువులోకి వస్తుందని, అడవిలో ఉన్నటువంటి పెద్ద, పెద్ద చెట్లు, వెదురు బొంగులు, ఆకులు రొట్ట మొత్తము నీటి ప్రవాహంతో కొట్టుకొచ్చి లోలెవల్ లో నిర్మించినటు వంటి బ్రిడ్జి పిల్లర్లకు తట్టుకొని, నీటి ప్రవాహాన్ని ఆపడం వల్ల పక్కనే ఉన్నటువంటి రైతుల పంట పొలాల మీదుగా ప్రవహించి, బ్రిడ్జికి 200 మీటర్ల దూరం ఉన్నటువంటి రహదారిని పూర్తిగా ధ్వంసం చేసుకుంటూ, లక్నవరం చెరువులోకి నీరు వెళ్లిపోతా ఉందని, ఈ యొక్క బ్రిడ్జి నిర్మాణం సరియైన పద్ధతిలో జరగలేదని, బ్రిడ్జి నిర్మించడం రహదారికి లో లెవెల్ లో నిర్మించడం వల్ల, ఎత్తు తక్కువగా ఉండటం వల్ల నీటి ప్రవాహం మొత్తం కూడా బ్రిడ్జి కింది నుంచి పోయే అవకాశం లేనందువల్ల, రైతుల పంట పొలాలు, రహదారి పూర్తిగా నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడతా ఉందనీ, ఈ యొక్క బ్రిడ్జి నిర్మాణము కాంట్రాక్టు తప్పిదం వల్ల జరిగిందా?.. అధికారుల అంచనా వేయడంలో తప్పు జరిగిందా?. అనేది పున పరిశీలన చేసి, ఈ యొక్క బ్రిడ్జిని హై లెవెల్ లో నిర్మాణం చేపట్టకపోతే రైతుల పంట పొలాలు, సుమారుగా 150 నుంచి 200 మీటర్ల పొడవైన రహదారి ప్రతి సంవత్సరం దెబ్బతింటూనే ఉంటదని, అధికారులు వెంటనే ఈ యొక్క రహదారిని అంకన్నగూడెం, సర్వాపురం మధ్యలో నిర్మించినటువంటి ఈ యొక్క బ్రిడ్జి నిర్మాణాన్ని పున పరిశీలన చేసి, హై లెవెల్ బ్రిడ్జికి ఎస్టిమేషన్ వేసి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి, రహదారిని పూర్తిగా మరమ్మత్తు చేయాలని, పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## వటవర్లపల్లి గ్రామానికి త్వరలో సోలార్ ఏర్పాటుకు స్థానికులంగా స్పందించిన డిప్యూటీ సీఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లి గ్రామానికి విద్యుత్ సమస్యను అధికమించడం కోసం గత కొన్ని రోజుల క్రితం శ్రీశైలం పవర్ హౌస్ సంరక్షణకు వచ్చిన సందర్భంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కకు గ్రామంలోని విద్యుత్ సమస్య గురించి మాజీ సర్పంచ్ వి. చత్రూ నాయక్ వారి దృష్టికి తీసుకెళ్లడం మననూర్ నుంచి నుండి వటవర్లపల్లి గ్రామానికి 11 కెవి కేబుల్ తీవ్ర సమస్య గురించి వివరించిన సందర్భాన్ని మాజీ సర్పంచ్ వి. చత్రూ నాయక్ గుర్తు చేశారు.గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు కు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో మరొకసారి సమావేశమై గ్రామ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశిస్తానని ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులు చర్ల మాణయ్య వర్ధంతి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 20 :

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోరకు అనునిత్యం కృషి చేసిన నాయకులు మారుమూల గ్రామాలలో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్రీస్తు శే" చర్ల మణయ్య ఉపాధ్యాయుడు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ , రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో ఖాళీ పోస్టులకు ఆసక్తి గల మహిళా అధ్యాపకులు హాజరు కావాలి ....

జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు కాంట్రాక్ట్ పద్ధతులు విధులు నిర్వహించేందుకు మహిళా అధ్యాపకులు హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి.ఎస్. జనార్దన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు మహిళా కాంట్రాక్టు అధ్యాపకులను నియమించేందుకు పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిందని, పెద్దపల్లి జిల్లాలో (01) స్పెషల్ ఆఫీసర్, (13) సి ఆర్ టి (13) పీజీ సీ ఆర్ టి, పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు సెప్టెంబర్ 23 న స్పెషల్ ఆఫీసర్ %ఽ% పీజీ , సీ ఆర్ టి, పోస్టులకు, సెప్టెంబర్ 24న సి ఆర్ టి సర్టిఫికేట్ వెరిఫికేషన్ కొరకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్లతో జిల్లా విద్యాశాఖాధికారి పెద్దపల్లి కార్యాలయములో హాజరు కావాలని, మెరిట్ లిస్టు ఇతర వివరముల కొరకు %ఽఽఽ.జూవఽఽఖుజూఖ్రీశ్రీఅఽవశీ.ఽశీఎ% వెబ్ సైట్ ను సందర్శించగలరని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# పలువురుపై కేసు నమోదు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: మండల పరిధిలోని చిన్న బండి రేవు గ్రామంలో ఈనెల 19వ తేదీన వినాయకుని నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన ఊరేగింపులో జరిగిన గొడవపైఖ దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. బండి రేవు గ్రామంలో వినాయకుని ఊరేగింపు జరుగుతుండగా అశ్వాపురం గ్రామానికి చెందిన కంచుగట్ల మహేష్ అతని మేనమామ వెంకటేష్ కు బండిరేవు గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులకు మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలో కంచు గట్ల మహేష్ ను కర్రతో తలపై కొట్టగా, తలకు గాయమైంది. ఈ విషయంపై కంచుగట్ల మహేష్ దుమ్ముగూడెం పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఇట్టి ఫిర్యాదు పై ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

## పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన

# యాదవ సంఘం నాయకులు,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 20 :షేక్ షాకీర్:: మిర్యాలగూడ ::నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నందు హౌసింగ్ బోర్డ్ సాయినాథ్ ఫంక్షన్ హాల్ లో ,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కట్టెబోయిన పాపారావు యాదవ్, సుక్కమ్మ దంపతుల మనువడు మనువరాళ్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన యాదవ సంఘం నాయకులు, చేగొండి మురళీ యాదవ్, మిర్యాలగూడ డివిజన్ యాదవ సంఘం కార్యదర్శి, అధ్యక్షులు చింతల చెరువు లింగయ్య యాదవ్, సలహాదారు కేపీ రాజు యాదవ్, సీనియర్ యాదవ సంఘం నాయకులు బోర మారయ్య యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు

## డిండి మండలానికి అంబులెన్స్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి:



దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కృషితో డిండి మండలానికి అంబులెన్స్ రావడం ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతినేని వెంకటేశ్వరరావు అన్నారు. డిండి మండలానికి అంబులెన్స్ కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు హైదరాబాదు శ్రీశైలం జాతీయ రహదారి కావడంతో వాహనాలు ఎక్కువగా తిరగడం వలన ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున డిండి మండలానికి 108 అంబులెన్స్ కేటాయించడం పట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎన్నో ఏళ్ల నుండి మండలానికి అంబులెన్స్ లేకపోవడం వలన సమయానికి అంబులెన్స్ లేకపోవడంతో రాకపోవడంతో ఎంతోమంది నిరుపేద కుటుంబాలు ఆగం చేసిన ఘనత గత ప్రభుత్వమేనని ఆయన అన్నారు. గత ప్రభుత్వ ఎమ్మెల్యేలకు మంత్రులకు మండలానికి అంబులెన్స్ కావాలని వివిధ సంఘాల నాయకులు పార్టీల నాయకులు ఎంతోమంది వినతిపత్రాలు ఇచ్చిన శూన్యమే అయ్యిందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే బాలు నాయక్ చొరవతోనే మండలానికి అంబులెన్స్ వచ్చిందని ఆయన అన్నారు ప్రజా పాలన ప్రభుత్వంలో త్వరలోనే మండల కేంద్రానికి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయకు చేతులమీదుగా 108 అంబులెన్స్ ను ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న మండల ప్రజల కల 108 అంబులెన్స్ ను డిండికి తీసుకురావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే బాలు నాయక్ కి ఎల్లవేళలా మండల ప్రజలు రుణపడి ఉంటారని ఆయన అన్నారు.

# నా కొడుకు ను ఆదుకోండి తల్లి తండ్రుల ఆవేదన.

## ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్. 20.24.

కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామంకు చెందిన తోట నితీష్ చెందిన 23,సం" యువకుడు గత కొన్ని రోజులుగా బైక్ కిక్ రాడ్ తాకి కాలు లైట్ గా నొప్పి కలిగి వాచింది అది తగ్గకుండా ఇప్పుడు కాలు మొత్తం ఇన్ఫెక్షన్ అయ్యి రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అయ్యాయి అలాగే లన్స్ లో కూడా ఇన్ఫెక్షన్ అయ్యింది ఊపిరి పీల్చుకోవడానికి కష్టంగా ఉంది గత రెండు రోజులుగా స్పోహలోకి రాలేదు ట్రీట్మెంట్ కి దాదాపు 9 నుంచి 10 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని డాక్టర్లు చెప్పారు ఒక్కరోజుకి 50.వేల రూపాయలు అవుతుంది దయచేసి మీకు తోచినంత మా ఫ్రెండ్ కి హెల్ప్ చేయగలరని కోరుచున్నాము

9059975155 తోట,నితీష్.. దయచేసి మీకు తోచినంత ఈ నెంబర్కు ఫోన్ పే చేయగలరు





# వెన్నా చేడు అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 20





అంగన్వాడి కేంద్రాలను సరిగా పర్యవేక్షణ చేయనందుకుగాను సంబంధిత సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వీరేందిర బోయి జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు శుక్రవారం గండీడ్ మండలం, వెన్నాచేడ్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .అంగన్వాడి కేంద్రంలో కేవలం 6 మంది పిల్లలే ఉండడం, వారికి సైతం తగినంతగా పౌష్టికాహారం లేకపోవడం గమనించిన జిల్లా కలెక్టర్ కేంద్రాన్ని సొంత భవనంలో ఎందుకు నిర్వహిస్తున్నారని అంగన్వాడి టీచర్ ను ప్రశ్నించారు. కాగా ప్రభుత్వం నుండి అంగన్వాడి కేంద్రాల రెంటు సకాలంలో రానందున సొంత భవనంలో నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి టీచర్ జిల్లా కలెక్టర్ కి తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను సూపర్వైజర్లు సరిగా పర్యవేక్షించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సూపర్వైజర్లపై చర్య తీసుకోవాలని, షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆమె ఆదేశించారు. అందుకు ముందు జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి నీటి గుంతలలో దోమలు పెరగకుండా తయారు చేసిన ఆయిల్ బాల్స్ ను పరిశీలించారు .దోమల నివారణకు ఫాగింగ్ ఎప్పుడు చేస్తున్నారని? ఆస్తి పన్ను ఎంత వసూలు అయిందని ?ఓటరు జాబితా సవరణతో పాటు, గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, శుక్రవారం ప్రతి ఇంట్లో డ్రైడే నిర్వహణపై పంచాయతీ కార్యదర్శి కృష్ణనాయక్ ను అడిగి తెలుసుకున్నారు . కాగా గ్రామంలో పత్రి శుక్రవారం డ్రై డే నిర్వహిస్తున్నామని, దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామని,ఇల్లిల్లు తిరిగి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు . అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు.కాగా విద్యార్థులకు వడ్డించే పప్పు సరిగా లేకపోవడం గమనించి భోజనాన్ని నాణ్యతగా వడ్డించాలని ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను తరచు తనిఖీ చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం పి ఓ ను,గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ వెన్నచెడు, సల్కర్ పేట ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉప కేంద్రాలకు వచ్చే అవుట్ పేషెంట్ల వివరాలు ,ఫ్రైడే డ్రై డే నిర్వహణ, సీజనల్ వ్యాధుల తో పరీక్షలకై వచ్చే వారి వివరాలను ,మందులు, రిజిస్టర్ల నిర్వహణ తదితరాంశాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు .ఎంపీవో నరేందర్ రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

## లింగపేట నాగన్న బావిని సదర్శించ్చిన.పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో. కలెక్టర్. ఎస్పీ.



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. (కరుణాకర్ )సెప్టెంబర్. 20.24లింగంపేటలో పరంపర ఫౌండేషన్, రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నాగన్న బావి పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కట్టడాలకు పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ వైభవం తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. ప్రాచీన కట్టడాలు పునరుద్ధరణ చేయడంవల్ల భావితరాలకు పూర్వకాలం చరిత్ర తెలిసే వీలు కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్ఈ, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, జిల్లా అధికారులు, ప్రతినిధులు కల్పన రమేష్ పాల్గొన్నారు.



## జనగామ డిజిటల్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్

# (డీఎంజేఏ) నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

డిజిటల్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ (డీఎంజేఏ) జనగామ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్? ఉప్పలంచి నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం పట్టణంలో నిర్వహించిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంఘ సమావేశంలో నరేందర్‌తో పాటు 12 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా పాలమాకుల జితేందర్,ఉపాధ్యక్షులుగా బత్తిని అశోక్?,దీకొండ హరీశ్,కోశాధికారిగా గుడికందుల కృష్ణ,సహాయ కార్యదర్శులుగా జేరిపోతుల ఉపేందర్?,కార్యవర్గ సభ్యులుగా చిటుకుల అంజయ్య,గుండా రాజు, ప్యాట రాజు,గండి ప్రవీణ్‌కుమార్?, చెల్లోజు నవీన్‌చారి,ఎక్కలదేవి ఓంకార్?,ఎండీ అఫ్రోజ్? ఎన్నికయ్యారు.ఇక అసోసియేషన్‌కు గౌరవ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు మాదంశెట్టి శివకుమార్, కొండా శ్రీనివాస్, శీల కిరణ్‌కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం మీడియా రంగంలో డిజిటల్ మీడియా వేగంగా ప్రజల్లోకి చేరువైతుందని,ఏ చిన్న సంఘటన,సమాచారం అయినా డిజిటల్ మీడియాతో క్షణాల్లో ప్రజలకు చేరుతోందన్నారు.డిజిటల్ యుగంలో ప్రధాన పత్రికలతో పాటు,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు కూడా డిజిటల్ వైపు అడుగులు వేస్తున్నాయన్నారు.రాష్ట్రంలోని దాదాపు అన్ని మీడియా సంస్థలు డిజిటల్ వైపు వచ్చాయన్నారు.ప్రభుత్వాలు డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఇక అసోసియేషన్ సభ్యులు తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని నరేందర్ పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పలువురు డిజిటల్ మీడియా జర్నలిస్టులు బి.విష్ణు,బక్క రవి,బి.సంపత్, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయుల రాతి కట్టడాలు అద్భుతం :

## ములుగుజిల్లాకలెక్టర్‌దివాకర టీఎస్.





ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాప్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 20: ములుగు జిల్లా, గోవింద రావుపేట, తాడ్వాయి మండలాల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో దుర్గం గుట్ట పై ఉన్నా, కాకతీయుల భారీ రాతి కట్టడాలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు.శుక్రవారం గోవిందరావుపేట మండలం దట్టమైన అడవిలో ఉన్న దుర్గం గుట్టను, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. జిల్లా కలెక్టర్ దట్టమైన అటవీ ప్రాంతం లో ట్రెకింగ్ చేస్తూ దుర్గం గుట్టపై ఉన్న కాకతీయు ల భారీ రాతి కట్టడాలను పరిశీలించారు. దుర్గం గుట్ట ప్రాముఖ్యత, రాతి కట్టడాల చరిత్ర, అటవీ విస్తీర్ణం పలు అంశాలను జిల్లా కలెక్టర్ కు అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్ కులంకషంగా వివరించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని, బ్లాక్ బెర్రీ ఐలాండ్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దుర్గం గుట్ట, బ్లాక్ బెర్రీ, ఐలాండ్ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని , ఇక్కడికి వచ్చే పర్యాటకుల కోసం సెల్ఫీ పాయింట్స్, దుర్గగుట్ట చుట్టూ పై భాగం లో రైలింగ్ ఏర్పాటు చేయాలని , బ్లాక్ బెర్రీ ఐలాండ్ లో పర్యాటకుల ఆటవిడుపు కోసం పలు క్రీడా అంశాలను ఏర్పాటు చేయాలని , చరిత్ర పర్యాటకులకు వివరించేందు కు గైడ్ ను ఏర్పాటు చేయాలని , క్లాక్ టవర్ వెళ్లే మార్గంలో, చెక్కతో చేసిన మెట్లను అమర్చాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్లాక్ టవర్ పైభాగం నుంచి చుట్టూ అటవీ అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

## ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, గంగపురం గ్రామంలో ఆర్ వి ఎం ఆస్పత్రి డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ క్యాంప్ ఏర్పాటు చేయడానికి కృషి చేసిన జిల్లెల దయాకర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, ఆముదల మల్లారెడ్డి ,పిట్టల నరసయ్య, ఎడ్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం.

## జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి..

### ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తమ్మడపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, బాదం శీను తండ్రి బాదం లక్ష్మయ్య , మరియు కుడుదుల ఆశీర్వాదం తండ్రి బసవయ్య మరణించిన విషయం తెలుసుకొని ఇరు కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందించారు, అనంతరం మాట్లాడుతూ వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని సిద్ధారెడ్డి , ఈదులకంటి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

